# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL


26న గోల్కొండ కోటలో బోనాలు

ప్రారంభంటీజీఎడ్‌సెట్‌లో 30,944 మంది ఉత్తీర్ణత




సంపుటి : 09 సంచిక : 164 పేజిలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం- 22 - జూన్- 2025


## అబ్బ.. చల్లని కబురు వచ్చేసింది.. 3 రోజులు వర్షాలే వర్షాలు..

బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ప్రభావంతో

తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి..

ఆంధ్రప్రదేశ్ యానంలో దిగువ ట్రోపో

ఆవరణములో నైరుతి, పశ్చిమ గాలులు వీస్తున్నాయి.

శనివారం ఆదివారం, సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు

వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు



అమరావతి : నైరుతి రుతుపవనాల విస్తరణ, బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి.. ఈ క్రమంలో వాతావరణ శాఖ ఆంధ్రప్రదేశ్‌కు అలెర్ట్ జారీ చేసింది. మిగతా..2లో

## ఇజ్రాయెల్‌కు అమెరికా అండగా నిలిస్తే అందరికీ ముప్పు

ఇరాన్‌పై సైనిక చర్యకు సిద్ధమవుతున్న అమెరికా

యుద్ధంలో జోక్యంపై రెండు వారాల్లో నిర్ణయిస్తామన్న ట్రంప్

సైనిక జోక్యం గురించి ఆలోచించడం దురదృష్టకరమని వ్యాఖ్య



ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఘర్షణ వాతావరణం రోజురోజుకూ తీవ్రమవుతున్న నేపథ్యంలో, ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి అబ్బాస్ అరాఘ్చి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ యుద్ధంలో అమెరికా, ఇజ్రాయెల్ పక్షాన చేరితే, అది కేవలం ఇరాన్‌కు మాత్రమే కాకుండా ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ ప్రమాదకరంగా పరిణమిస్తుందని ఆయన హెచ్చరించారు. ఇజ్రాయెల్‌పై ఇరాన్, ఇరాన్‌పై ఇజ్రాయెల్ పరస్పర దాడులతో యుద్ధ వాతావరణం నెలకొంది. ఇరాన్‌పై సైనిక చర్యకు అమెరికా కూడా సిద్ధమవుతున్నట్లు అంతర్జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. మిగతా..2లో

## బీఆర్ఎస్ హయాంలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందన్న మంత్రి పొంగులేటి

- రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి
- మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా 10,725 రెవెన్యూ సదస్సులు
- మొత్తంగా 8.58 లక్షల దరఖాస్తులు స్వీకరణ
- ఖమ్మం జిల్లాలో అత్యధికంగా 67 వేల వినతులు
- దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం



హైదరాబాద్ : గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిందని, దానిని ప్రక్షాళన చేసి పారదర్శకమైన పాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులు ముగిసిన నేపథ్యంలో శనివారం ఆయన హైదరాబాద్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఏడాది ఏప్రిల్ 14న మిగతా..2లో

## తెలంగాణలో డయాలసిస్ పేషెంట్లకు చేయుత పెన్షన్లు

- తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.
- డయాలసిస్ పేషెంట్లకు చేయుత పెన్షన్లు ఇవ్వడానికి సిద్ధమైంది.
- మే నెలలో 4021 మంది డయాలసిస్ పేషెంట్లకు పెన్షన్లను ప్రజా ప్రభుత్వం మంజూరు చేసింది.



మిగతాది 2లో

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. డయాలసిస్ పేషెంట్లకు చేయుత పెన్షన్లు ఇవ్వడానికి సిద్ధమైంది. మే నెలలో 4021 మంది డయాలసిస్ పేషెంట్లకు పింఛన్లను ప్రజా ప్రభుత్వం మంజూరు చేసింది. డయాలసిస్ పేషెంట్లకు నెలకు ప్రభుత్వం రూ.2016 మంజూరు చేసింది. బీఆర్ఎస్ హయాంలో కేవలం 4011 మందికి మాత్రమే డయాలసిస్ పేషెంట్లకు

## డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతాం: డీజీపీ జితేందర్



- తెలంగాణ రాష్ట్రంలో దురదృష్టవశాత్తూ యువత డ్రగ్స్‌కు అలవాటు పడ్డారని తెలంగాణ డీజీపీ జితేందర్ ఆవేదన వ్యక్తం చేశారు.
- డ్రగ్స్ మెంటల్ హెల్త్‌తో పాటు ఫిజికల్ హెల్త్‌ను నాశనం చేస్తుందని డీజీపీ జితేందర్ చెప్పారు.
- తెలంగాణ రాష్ట్రంలో దురదృష్టవశాత్తూ యువత డ్రగ్స్‌కు అలవాటు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా..2లో

## నేషనల్ హైవేలకు మహర్దశ

### రూ.12,152 కోట్లతో 457 కి.మీ రోడ్లు

- రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా
- వార్షిక ప్రణాళికలో 457 కిమీ పనులను చేర్చిన మోర్త్



ఢిల్లి : రాష్ట్రంలో జాతీయ రహదారులకు మహర్దశ పట్టనుంది. పలు హైవేలను 10 మీటర్ల వెడల్పుతో 2 వరుసలుగా, మరికొన్నింటిని 4 వరుసలుగా పెంచేందుకు కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ (మోర్త్) భారీగా నిధులు మంజూరు చేసింది. 457 కిలోమీటర్ల హైవేల పనులకు రూ.12,152 కోట్లతో 2025-26 వార్షిక ప్రణాళికను తాజాగా ప్రకటించింది. వీటిలో సుదీర్ఘకాలం నుంచి మిగతా..2లో

## యోగా గ్రాండ్ సక్సెస్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష

### నేడు యోగాకు రమ్మంటే ఉత్సాహంగా తరలివచ్చారని హర్షం వ్యక్తం

- యోగాంధ్ర గ్రాండ్ సక్సెస్ అన్నారు సీఎం చంద్రబాబు నాయుడు.
- ప్రజా చైతన్యంతోనే ఈ విజయం సాధించామన్నారు. ప్రకృతి కూడా కరుణించిందని చెప్పారు.
- 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ ద్వారా సరికొత్త చరిత్ర సృష్టించామని
- అన్ని దేశాలు గుర్తించేలా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యోగాంధ్రకు విశేష ప్రాచుర్యం కల్పించారని
- యోగా వల్ల కుటుంబానికి భారం కాదని.. రాష్ట్రానికి భారం కాదని గుర్తించాలన్నారు.



మిగతాది 2లో

విశాఖపట్నం, జూన్ 21: 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖలో నిర్వహించిన యోగా డే విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో

## విశాఖను ఐటీ హబ్‌గా మలిచే దిశగా లోకేష్..

### ఐదు లక్షల ఉద్యోగాల హామీ



2లో

- మా ప్రభుత్వం ప్రజల అభ్యున్నతికి కట్టుబడి ఉందని,
- అందరితో కలిసి పనిచేసి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే మా లక్ష్యమని మంత్రి నారా లోకేష్ అన్నారు.
- యోగాంధ్ర కార్యక్రమం గురించి ప్రస్తావిస్తూ ఈ మేరకు పేర్కొన్నారు.

## సింధు జలాల ఒప్పందాన్ని పునరుద్ధరించం...

### తేల్చిచెప్పిన అమిత్‌షా

- ఏప్రిల్ 21న జరిగిన పహల్గాం ఉగ్రదాడిపై అమిత్‌షా మాట్లాడుతూ,
- పాకిస్థాన్‌తో సింధూ జలాల ఒప్పందాన్ని పునరుద్ధరించే ప్రసక్తే లేదని ఆయన సమాధానమిచ్చారు.
- 'కేవలం లక్షిత దాడులకే మేము పరిమితం అవుతున్నామని చాలా స్పష్టంగా చెప్పాం.
- ఆపరేషన్ సిందూర్‌తో సహా భారతదేశం తీసుకున్న మిలటరీ చర్యలపై కాంగ్రెస్ చేసిన విమర్శలను అమిత్‌షా తిప్పికొట్టారు.
- కశ్మీర్‌లో శాంతి, పర్యాటకాన్ని దెబ్బతీసి, కశ్మీర్ యువకులను తప్పుదారి పట్టించేందుకు ఉద్దేశపూర్వకంగానే ఈ దాడి జరిగిందని చెప్పారు.



2లో

న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌పై కఠిన చర్యల్లో భాగంగా సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ తాత్కాలికంగా నిలిపివేయడం ద్వారా దాయాది దేశానికి ముకుతాడు వేసింది. ఈ ఒప్పందాన్ని పునరుద్ధరించే అవకాశం ఉందా? దీనిపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా

## యుద్ధంలోకి అమెరికా వస్తే అందరికీ ప్రమాదకరమే!

- అమెరికా పాల్గొంటే అందరికీ ప్రమాదకరమన్న ఇరాన్ విదేశాంగ మంత్రి
- యుద్ధం విషయంలో జోక్యం చేసుకోవాలా లేదా అన్న అంశంపై రెండు రోజుల్లో నిర్ణయం
- టెహ్రాన్‌లోని అణుస్థావరాలతో తమకు ముప్పు పొంచి ఉండడం వల్లే దాడులు చేస్తున్నామని చెబుతోంది.
- ఇజ్రాయెల్‌తో అమెరికా జట్టుకడితే కేవలం ఇరాన్‌కే కాకుండా ప్రతి ఒక్కరికీ ప్రమాదం పొంచి ఉన్నట్లేనని అభిప్రాయపడ్డారు.

### ఇజ్రాయెల్ తో యుద్ధం



2లో

ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం రోజురోజుకూ తీవ్రమవుతోంది. ఇరాన్?పై సైనిక చర్య చేపట్టేందుకు అమెరికా కూడా సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. యుద్ధం విషయంలో జోక్యం చేసుకోవాలా లేదా అన్న అంశంపై రెండు రోజుల్లో నిర్ణయం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటిస్తారని శ్వేతసౌధం

మొదటి పేజి తరువాయి

## ఇజ్రాయెల్‌కు అమెరికా అండగా నిలిస్తే అందరికీ ముప్పు

ఈ యుద్ధంలో ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వాలా వద్దా అనే అంశంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రెండు వారాల్లోగా నిర్ణయం తీసుకుంటారని వైట్‌హౌస్ వర్గాలు వెల్లడించాయి. ఈ పరిణామాల నేపథ్యంలో అబ్బాస్ అరాఘ్చి స్పందించారు. అమెరికా సైనిక జోక్యం గురించి ఆ దేశ అధ్యక్షుడు ఆలోచించడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధాన్ని నివారించేందుకు దౌత్యపరమైన మార్గాలపై చర్చించేందుకు అరాఘ్చి జెనీవాలో యూరోపియన్ విదేశాంగ మంత్రులతో సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, త్వరలోనే మరోసారి భేటీ కావాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఒకవైపు ఇజ్రాయెల్ దాడులకు అమెరికా రహస్యంగా మద్దతు ఇస్తూ, మరోవైపు అణు ఒప్పంద చర్చలకు తమను ఆహ్వానించడం సరికాదని ఆయన విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో అమెరికాతో అణు చర్చలు జరపడానికి ఇరాన్ సిద్ధంగా లేదని ఆయన స్పష్టం చేశారు.

## అబ్బ.. చల్లని కబురు వచ్చేసింది..

## 3 రోజులు వర్షాలే వర్షాలు..

వచ్చే మూడు రోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు కరిసే అవకాశం ఉందని వెల్లడించింది. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ యానంలో దిగువ ట్రోపో ఆవరణములో నైరుతి, పశ్చిమ గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి..

### ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం:-

శనివారం ఆదివారం, సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు బలమైన గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం ఏర్పడే అవకాశముంది.

### దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్:-

తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. వేడి, తేమ, ఆసౌకర్యమైన వాతావరణం ఏర్పడే అవకాశముంది.

### రాయలసీమ :-

తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం ఏర్పడే అవకాశముంది.

## యుద్ధంలోకి అమెరికా వస్తే అందరికీ ప్రమాదకరమే!

ఇటీవల ప్రకటించింది. ఈ క్రమంలో ఇరాన్ విదేశాంగశాఖ మంత్రి అబ్బాస్ అరాఘ్చి కీలక వ్యాఖ్యలు చేశారు.

### ప్రతి ఒక్కరికీ ప్రమాదం పొంచి ఉన్నట్లే!

ఇజ్రాయెల్‌తో యుద్ధంలో అమెరికా చురుకుగా పాల్గొంటే అది అందరికీ చాలా చాలా ప్రమాదకరమని ఇరాన్ విదేశాంగ మంత్రి అరాఘ్చి వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్‌తో అమెరికా జట్టుకడితే కేవలం ఇరాన్‌కే కాకుండా ప్రతి ఒక్కరికీ ప్రమాదం పొంచి ఉన్నట్లేనని అభిప్రాయపడ్డారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికా సైనిక ప్రమేయాన్ని తూకం వేస్తున్నారని ఆరోపించారు. అది చాలా దురదృష్టకరమని చెప్పారు. ఇజ్రాయెల్ దాడి చేస్తూనే ఉండగా టెహ్రాన్‌కు అమెరికాతో చర్చలు జరపడంలో తమకు ఆసక్తి లేదని పేర్కొన్నారు.

### యూరోపియన్ మంత్రులతో చర్చలు

అయితే ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య యుద్ధాన్ని ఆపడానికి తీసుకోవాల్సిన దౌత్యపరమైన నిర్ణయాలపై చర్చలు జరిపేందుకు యూరోపియన్ విదేశాంగ మంత్రులతో అరాఘ్చి ఇటీవల చర్చలు జరిపారు. వాటిలో ఎలాంటి పురోగతి సాధించలేదని సమాచారం. చర్చలు అనంతరం మీడియాతో మాట్లాడారు అరాఘ్చి. త్వరలో మరోసారి సమావేశమవ్వాలని నిర్ణయించుకున్నామని తెలిపారు.

### ఇరాన్ పాలనను అస్థిరపరచడానికి!

కాగా, ఇరాన్?లో జరుగుతున్న అణ్వాయుధాలు తయారీ ఆపడమే లక్ష్యంగా ఇజ్రాయెల్? దాడులకు పాల్పడుతోంది. టెహ్రాన్‌లోని అణుస్థావరాతో తమకు ముప్పు పొంచి ఉండడం వల్లే దాడులు చేస్తున్నామని చెబుతోంది. ఇరాన్ పాలనను అస్థిరపరచడానికి దాడులను మరింత తీవ్రతరం చేస్తున్నామని అంటోంది. ఇరాన్ ప్రభుత్వ కేంద్రాలు, సంస్థలు, మౌలిక సదుపాయాలు, ఆస్తులను లక్ష్యంగా చేసుకోవాలని ఆదేశాలు ఇస్తోంది.

### క్షిపణులతో విరుచుకుపడుతున్న ఇరాన్

ప్రతిగా ఇరాన్? కూడా దాడులు చేస్తోంది. ఇజ్రాయెల్?పై క్షిపణులతో విరుచుకుపడుతోంది. దీంతో ప్రాణనష్టం, ఆస్తినష్టం కూడా జరుగుతోంది. ఇప్పుడు అమెరికా కూడా యుద్ధంలో పాల్గొంటే పరిస్థితులు మరింత తీవ్రమవ్వనున్నాయి. ఆ విషయాన్నే ఇప్పుడు ఇరాన్ మంత్రి అరాఘ్చి చెబుతున్నారు.

## గత ప్రభుత్వంలో రెవెన్యూ వ్యవస్థ భ్రష్టుపట్టింది

'భూ భారతి' చట్టాన్ని ఆవిష్కరించారని, ఈ చట్టాన్ని దశలవారీగా అమల్లోకి తీసుకొస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా మూడు విడతల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు వివరించారు. మొదటి విడత ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టగా, రెండో విడతలో మే 5 నుంచి 28 వరకు 28 మండలాల్లో, మూడో విడతలో జూన్ 3 నుంచి 20 వరకు మిగిలిన ప్రాంతాల్లో సదస్సులు విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఈ మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులను నిర్వహించామని, వీటి ద్వారా ప్రజల నుంచి 8.58 లక్షల దరఖాస్తులు అందాయని మంత్రి వెల్లడించారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67 వేల దరఖాస్తులు రాగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 61 వేలు, వరంగల్‌లో 54 వేలు, జయశంకర్ భూపాలపల్లిలో 48 వేలు, నల్గొండ జిల్లాలో 42 వేల దరఖాస్తులు స్వీకరించినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులకు ఒకరోజు ముందే ఆయా గ్రామాల్లో రైతులకు, ప్రజలకు ఉచితంగా దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశామని మంత్రి తెలిపారు. ఎమ్మార్వోల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వెళ్లి ఎలాంటి రుసుము తీసుకోకుండా దరఖాస్తులు స్వీకరించారని వివరించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు రశీదు కూడా అందజేశామన్నారు. ఇప్పటివరకు అందిన దరఖాస్తుల్లో 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశామని, మిగిలిన వాటిని కూడా వీలైనంత త్వరగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

## తెలంగాణలో డయాలసిస్ పేషెంట్లకు చేయుత పెన్షన్లు

ఆసరా పింఛన్లు వచ్చేవి. ఒక్క మే నెలలోనే అంతకు మంచి పెన్షన్లను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసింది. మంత్రి సీతక్క చొరవతో నూతన లబ్ధిదారులని ప్రభుత్వం ఎంపిక చేస్తోంది. మొదటగా డయాలసిస్ పేషెంట్లకు పింఛన్లు మంజూరు చేయడానికి ఒకే చెప్పింది. త్వరలో హెచ్ఐవీ పేషెంట్లకు కూడా పెన్షన్లు ఇవ్వడానికి ఆమోదించింది. తమకు పెన్షన్లు మంజూరు చేయాలని ఇప్పటికే 13 వేల మంది హెచ్ఐవీ భాదితులు దరఖాస్తు చేసుకున్నారు. త్వరలో అన్నిరకాల నూతన పెన్షన్‌దారులను ఎంపిక చేసే ఛాన్స్ ఉంది. ఆర్థిక శాఖ అనుమతులను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కోరింది. అనుమతులు రాగానే నూతన పెన్షన్లు ఇవ్వనుంది. పింఛన్ల కోసం నెలకు రూ.993 కోట్లను తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేస్తోంది.

## భారత్-పాక్ యుద్ధంలో మధ్యవర్తిత్వంపై ట్రంప్ వ్యాఖ్యలు.. స్పందించిన మాజీ ఆర్మీ చీఫ్

భారత్, పాకిస్థాన్ మధ్య తాను యుద్ధాన్ని నివారించానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రకటనలను మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ వి.పి. మాలిక్ ఖండించారు. అమెరికా ఒక ప్రపంచ శక్తి అని, ప్రపంచవ్యాప్తంగా తన ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రతీ సంఘర్షణను నిశితంగా పరిశీలిస్తుందని ఆయన అన్నారు. 1998లో భారత్, పాక్ అణుశక్తి దేశాలుగా మారినప్పటి నుంచి దక్షిణ ఆసియాలోని పరిస్థితులను అమెరికా మరింత నిశితంగా గమనిస్తోందని తెలిపారు. కార్గిల్ యుద్ధ సమయంలో, ఆపరేషన్ పరాక్రమ్, ముంబై 26/11 దాడుల సమయంలో కూడా యుద్ధాన్ని ఆపడానికి లేదా నివారించడానికి అమెరికా ఇరు దేశాలతో దౌత్యపరమైన చర్చలు జరిపిందని జనరల్ మాలిక్ గుర్తుచేశారు. కార్గిల్ యుద్ధం అప్పుడు పాకిస్థాన్ ప్రధాని వాషింగ్టన్ వెళ్లినప్పుడు, అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ నియంత్రణ రేఖకు ఇవతల ఉన్న పాక్ సైన్యాన్ని ఉపసంహరించుకోవాలని ఒత్తిడి తెచ్చారని, పాకిస్థాన్ దానికి అంగీకరించిందని ఆయన వివరించారు. అయితే, ప్రతీసారి భారత్ తన రాజకీయ లక్ష్యాలను అనుసరించిందని, లక్ష్యం నెరవేరిన తర్వాతే పాకిస్థాన్ ప్రత్యక్ష కాల్పుల విరమణ అభ్యర్థనను అంగీకరించిందని స్పష్టం చేశారు. 1971 నుంచి భారత్ ఎప్పుడూ బయటి మధ్యవర్తిత్వాన్ని అంగీకరించలేదని, ట్రంప్ వ్యాఖ్యలు అవాస్తవమని జనరల్ మాలిక్ తెలిపారు. ఈ విషయాన్ని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఇప్పటికే స్పష్టం చేశారని, ఆయన ప్రకటననే తాను నమ్ముతానని అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌తో ట్రంప్ భేటీ కావడంపై స్పందిస్తూ, ఇరాన్-ఇజ్రాయెల్ వివాదంలో అమెరికా ప్రయోజనాలు, ఇరాన్, చైనాలతో వ్యవహరించడంలో పాకిస్థాన్‌ను తమవైపు ఉంచుకోవాలనే ఉద్దేశం, ట్రంప్ వ్యక్తిగత ప్రయోజనాలు దీని వెనుక ఉండవచ్చని జనరల్ మాలిక్ అభిప్రాయపడ్డారు. ఈ భేటీ భారత్-అమెరికా మధ్య భద్రతా సంబంధిత అంశాలపై విశ్వాస లోపాన్ని పెంచిందన్నారు. పాకిస్థాన్ ప్రస్తుత రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితులు, బలూచిస్థాన్,

# నేషనల్ హైవేలకు మహర్దశ - రూ.12,152 కోట్లతో 457 కి.మీ రోడ్లు

మొదటి పేజి తరువాయి

విస్తరణ కోసం ఎదురుచూస్తున్న హైవేలు, వంతెనలు, రైల్వే క్రాసింగ్స్ వద్ద ఆర్వోబీలు ఉన్నాయి. ఇప్పుడు వీటన్నింటికీ మోక్షం కలిగింది.

### 4 వరుసల యోగం:

కృష్ణా జిల్లా పెదన నుంచి గుడివాడ, హనుమాన్ జంక్షన్, నూజివీడు, విస్సన్నపేట మీదగా ఎన్టీఆర్ జిల్లా లక్ష్మీపురం వరకు ఉన్న నేషనల్ హైవే-216హెచ్‌ని రూ.4,245 కోట్లతో 4 వరుసలుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇది కత్తిపూడి - ఒంగోలు హైవేలో పెదన వద్ద మొదలై, ఇబ్రహీంపట్నం-జగదల్‌పూర్ హైవేలో లక్ష్మీపురం వద్ద కలుస్తుంది. మొత్తంగా 118 కిమీ విస్తరించనున్నారు. పామర్రు నుంచి పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు సమీపంలో దిగమర్రు వరకు ఉన్న హైవే-165లో ఆకివీడు నుంచి దిగమర్రు మధ్య 45 కిమీ 4 వరుసలుగా విస్తరించేందుకు ఆమోదం తెలిపారు. దీనికి రూ.2,500 కోట్లు కేటాయించారు. వైఎస్సార్ కడప జిల్లాలో ముద్దనూరు నుంచి కడప వరకు ఉన్న ఎన్‌హెచ్-716లో 48 కిమీ 4 వరుసలుగా మార్చనున్నారు. దీనికి రూ.1,182 కోట్లు కేటాయించారు. శ్రీసత్యసాయి జిల్లాలోని ముదిగుబ్బ నుంచి కదిరి వరకు 22 కిమీ హైవేని 4 వరుసల విస్తరణకు రూ.428 కోట్లు కేటాయించారు. మచిలీపట్నం నుంచి పోర్టు వరకు ఉన్న 8 కిమీ



హైవేని 4 వరుసలుగా విస్తరణకు రూ.584 కోట్లు కేటాయించగా, ఈ మార్గాన్ని 6 వరుసలుగా విస్తరణకు పరిశీలించాలని కేంద్రం సూచించింది. కడప-రాయచోటి హైవేలో గువ్వలచెరువు ఘాట్ కష్టాలు తీర్చేందుకు అక్కడ 8 కిమీ మేర 4 వరుసల రహదారితో కూడిన సొరంగం నిర్మాణానికి రూ.920 కోట్లు కేటాయించారు.

### 10 మీటర్ల వెడల్పుతో హైవే విస్తరించేలా:

అమలాపురం నుంచి రావులపాలెం వరకు 7 మీటర్ల వెడల్పుతో ఉన్న 32 కిమీ హైవేని 10 మీటర్ల వెడల్పుతో విస్తరించేందుకు రూ.735 కోట్లు కేటాయించనున్నారు. జీలుగుమిల్లి-కొవ్వూరు హైవేలో 86 కి.మీ. ఉండగా, ఇందులో ఇప్పటికే 40 కిమీ 2 వరుసలుగా విస్తరణ చేపట్టారు. ఇందులో మిగిలిన 46 కిమీ విస్తరణకు రూ.495 కోట్లు కేటాయించారు. తెలంగాణలోని కల్వకుర్తి నుంచి నంద్యాల వరకు ఉన్న హైవే-167కేలో నంద్యాల జిల్లా పరిధిలోని నల్లకాలువ-వెలుగోడు మధ్య 17 కిమీ 10 మీటర్ల వెడల్పుతో 2 వరుసలుగా విస్తరించనున్నారు. దీనికి రూ.400 కోట్లు కేటాయించారు. ఎమ్మిగనూరు వద్ద రూ.225 కోట్లతో 9 కిమీ బైపాస్ నిర్మించనున్నారు. వంతెనలకు నిధులు: బాపట్ల జిల్లా గూడవల్లి వద్ద లోలెవెల్ బ్రిడ్జికి రూ.21 కోట్లు, పల్లెకోన వద్ద వంతెనకు రూ.4 కోట్లు కేటాయించారు. అలానే శ్రీ సత్యసాయి జిల్లాలోని ముదిగుబ్బ వద్ద రైల్వేగేట్ ఉన్నచోట వంతెన నిర్మాణానికి రూ.50 కోట్లు వెచ్చించనున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని వార్షిక ప్రణాళికలో చేర్చిన ప్రాజెక్టులకు మార్చి 31లోపు సమగ్ర ప్రాజెక్టు నివేదికలు (డీపీఆర్‌లు) సిద్ధం చేసి, మోర్త్ ఉన్నతాధికారుల వద్ద సాంకేతిక అనుమతులు తీసుకోవాలి. తర్వాత ఆర్థికపరమైన క్లియరెన్స్ ఇస్తారు. వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించొచ్చు.

# యోగా గ్రాండ్ సక్సెస్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష

మొదటి పేజి తరువాయి

మాట్లాడుతూ.. యోగాంధ్ర సూపర్ హిట్ అని అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ ద్వారా సరికొత్త చరిత్ర సృష్టించామని తెలిపారు. 3 లక్షల 3వేల మందికి పైగా అనుకున్న సమయానికి వేదిక వద్దకు చేరుకున్నారని.. ఒకేసారి రెండు గిన్నీస్ రికార్డులు సృష్టించటం ఇదే ప్రథమమని అన్నారు. ప్రజా చైతన్యంతోనే ఈ విజయం సాధించామన్నారు. ప్రకృతి కూడా కరుణించిందని చెప్పారు. 20 రోజుల క్రితం వర్షం పడుతుందని చూపించటంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని.. వరుణదేవుడు కూడా కరుణించాడన్నారు. అన్ని దేశాలు గుర్తించేలా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యోగాంధ్రకు విశేష ప్రాచుర్యం కల్పించారని అన్నారు. ఇంత పెద్ద వేడుకను చిన్న ఇబ్బంది కూడా లేకుండా సాంకేతిక సాయంతో విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు.

అందరికీ అభినందనలు

యోగాంధ్ర పిలుపుతో అర్ధరాత్రి లేచి అన్ని వయసుల వారు



వచ్చేశారన్నారు. 26 జిల్లాల్లో 26 థీమ్ బేస్ యోగా నిర్వహించామన్నారు. 100 పర్యాటక ప్రదేశాల్లో అనుకుంటే 101 చోట్ల చేశారని తెలిపారు. లక్షకు పైగా ప్రదేశాల్లో రెండున్నర కోట్లమంది యోగా చేసినట్లు వెల్లడించారు. విశాఖలో 10 ఏళ్ల క్రితం హుద్ హుద్ పరిణామాలను ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. నాడు దీపావళి టపాసులు కాల్చొద్దంటే మానేశారని.. నేడు యోగాకు రమ్మంటే ఉత్సాహంగా తరలివచ్చారని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతీ ఒక్కరికీ సీఎం అభినందనలు తెలియజేశారు.

### ప్రధానికి సీఎం కృతజ్ఞతలు

11వ అంతర్జాతీయ యోగా డే నిర్వహణపై ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటిస్తామన్నారు. గేమ్ ఛేంజర్‌గా నిలిచిన ఈ వేడుకకు ఓ లాజికల్ ముగింపు ఇస్తామని తెలిపారు. యోగా వల్ల కుటుంబానికి భారం కాదని.. రాష్ట్రానికి భారం కాదని గుర్తించాలన్నారు. ఇంకా పెద్ద ఎత్తున యోగాంధ్రను ప్రోత్సహిస్తామని చెప్పారు. డిజిటల్ హెల్త్ కార్డులకు సంబంధించి బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి నూతన ఒరవడిలు సృష్టిస్తున్నామన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుతూ వైద్య ఖర్చులు బాగా తగ్గేలా ఈ ప్రాజెక్టు రూపొందుతోందన్నారు. మంత్రి లోకేష్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం పనితీరు వల్ల ప్రజా చైతన్యం పెరిగిందని ప్రధాని గుర్తించారన్నారు. వాస్తవాలు లేకుంటే ప్రధాని మాట్లాడరని.. ప్రధాని ప్రశంసలకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

# సింధు జలాల ఒప్పందాన్ని పునరుద్ధరించం...తేల్చిచెప్పిన అమిత్‌షా

మొదటి పేజి తరువాయి

శనివారం నాడు ఒక ఇంటర్వ్యూలో స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్‌తో సింధూ జలాల ఒప్పందాన్ని పునరుద్ధరించే ప్రసక్తే లేదని ఆయన సమాధా నమిచ్చారు. ఈ ఒప్పందాన్ని ఏకపక్షంగా తాము రద్దు చేయలేదని, పాకిస్థాన్ పదేపదే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడు తుండటంతో చట్టపరంగా ఒప్పందాన్ని సస్పెండ్ చేశామని చెప్పారు. 'లేదు, ఎప్పటికీ ఒప్పందాన్ని పునరుద్ధరించం. అంతర్జాతీయ ఒప్పందాలను ఏకపక్షంగా రద్దు చేయకూడదు. అయితే తాత్కాలికంగా నిలిపివేసే హక్కు మాకు ఉంది' అని అమిత్‌షా తెలిపారు. 1960 ఒప్పందంలోని ప్రియాంబుల్‌ను ప్రస్తావిస్తూ, ఇండియా-పాకిస్థాన్ మధ్య శాంతి, ప్రగతికి ఉద్దేశించినట్టు అందులో చెప్పడం జరిగిందని అన్నారు. అయితే దానిని ఉల్లంఘించడం అంటూ జరిగితే ఒప్పందానికి అర్ధమే లేకుండా పోతుందని అన్నారు.

### కెనాల్ ద్వారా రాజస్థాన్‌కు..

తమకు హక్కుభుక్తమైన జలాలను తాము సక్రమంగా వినియోగించుకుంటామని, కెనాల్ నిర్మాణం ద్వారా నీటిని రాజస్థాన్‌కు మళ్లిస్తామని చెప్పారు. ఏప్రిల్ 21న జరిగిన పహల్గాం ఉగ్రదాడిపై మాట్లాడుతూ, కశ్మీర్‌లో శాంతి, పర్యాటకాన్ని దెబ్బతీసి, కశ్మీర్ యువకులను తప్పదారి పట్టించేందుకు ఉద్దేశపూర్వకంగానే ఈ దాడి జరిగిందని చెప్పారు. కశ్మీర్‌తో పాటు యావద్దేశం ఈ ఉగ్రదాడికి వ్యతిరేకంగా సంఘీభావం తెలిపిందన్నారు. పాకిస్థాన్ ఎంచుకున్న మార్గాన్ని ఏమాత్రం జాప్యం చేయకుండా తిప్పికొట్టామని చెప్పారు. జనావాసాలను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ దాడులు జరపడంతో పాక్ ఎయిర్‌బేస్‌లను ఇండియా ధ్వంసం చేసిందని, కాల్పుల విరమణకు పాక్ కోరడంతో అందుకు అంగీకరించామని చెప్పారు. పహల్గాం దాడికి ప్రతిగా ఉగ్రవాద స్థావరాలకు మాత్రమే దాడులను పరిమితం చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్థిరనిశ్చయంతో ఉన్నారని అమిత్‌షా చెప్పారు. 'కేవలం లక్షిత దాడులకే మేము పరిమితం అవుతున్నామని చాలా స్పష్టంగా చెప్పాం. అయితే టెర్రరిస్టులపై మనం చేసిన దాడులను తమ భూభాగంపై జరిపిన దాడులు గానే పాకిస్థాన్ భావిస్తూ వచ్చింది' అని ఆయన వివరించారు.



### కాంగ్రెస్‌కు ఆ హక్కు లేదు

ఆపరేషన్ సిందూర్‌తో సహా భారతదేశం తీసుకున్న మిలటరీ చర్యలపై కాంగ్రెస్ చేసిన విమర్శలను అమిత్‌షా తిప్పికొట్టారు. కాంగ్రెస్ తమ హయాంలో ఏమి చేసింది? మంత్రిని మార్చడం మినహా వాళ్లు చేసిందేమీ లేదు. ఉగ్రవాదంపై కాంగ్రెస్ సహా ఏ రాజకీయ పార్టీకీ తమను విమర్శించే హక్కులేదని అమిత్‌షా స్పష్టం చేశారు.

# విశాఖను ఐటీ హబ్‌గా మలిచే దిశగా లోకేష్..

మొదటి పేజి తరువాయి

అమరావతి ఏపీలోని విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంపై మంత్రి నారా లోకేష్ తాజాగా స్పందించారు. ఈ కార్యక్రమ నిర్వహణపై సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రుల కోరికలను నెరవేర్చుతున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. యోగాంధ్ర విజయవంతంగా నిర్వహించబడటంతో, మాకు గురుతర బాధ్యత నెరవేరిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రెండు వరల్డ్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నెలకొల్పినట్లు చెప్పారు. యోగాంధ్ర కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అట్రాక్షన్ గా నిలిచిందన్నారు.

### అనుకున్న దానికంటే..

ప్రధానికి గిన్నిస్ రికార్డు కానుక ఇవ్వాలని యోగాంధ్ర నిర్వహించామని, ఆశించిన దాని కంటే ఎక్కువ మంది దీని కోసం వచ్చినట్లు చెప్పారు. ఈ క్రమంలో ప్రజల్లో వచ్చిన చైతన్యం వల్లనే యోగాంధ్ర విజయవంతమైందని మంత్రి లోకేష్ అన్నారు. ప్రధాని మోదీ అభినందించడం తనకు చాలా ఆనందంగా ఉందని, ఆయన పిలుపు మేరకు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారని వెల్లడించారు. ఏర్పాట్లన్నీ పకడ్బందీగా చేయడం వల్లే యోగాంధ్ర ప్రశాంతంగా ముగిసిందన్నారు. ప్రధాని వ్యాఖ్యలను బాధ్యతగా స్వీకరిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.



### 99 పైసలకే ఎకరా భూమి

'యోగాంధ్ర కార్యక్రమం ఆంధ్రుల విజయం. అన్ని ప్రాంతాలకు అభివృద్ధిని వికేంద్రీకరిస్తాం. దక్షిణ భారతదేశంలో ఉన్నతమైన ఐటీ హబ్‌గా విశాఖను తీర్చిదిద్దుతామని' మంత్రి లోకేష్ ఈ సందర్భంగా తెలిపారు. విశాఖలో ఐదు లక్షల ఐటీ ఉద్యోగాలు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఐటీని ప్రోత్సహించాలంటే మెరుగైన సదుపాయాలు అందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. 99 పైసలకే ఎకరా భూమి ఇవ్వడం వల్ల టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు రాష్ట్రంలోకి వచ్చాయని మంత్రి లోకేష్ వివరించారు.

### రాష్ట్రానికి ఒక కొత్త దిశ

ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, రాష్ట్రం ఆర్థిక స్థితిని మెరుగుపరచడం వంటి అంశాలు ముఖ్యమైనవని ప్రస్తావించారు మంత్రి లోకేష్. మా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. యువతకు మంచి అవకాశాలు కల్పించడం, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడటమే మా లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ విధంగా యోగాంధ్ర కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక కొత్త దిశను చూపించిందన్నారు. ప్రజల చైతన్యం, ప్రభుత్వ చర్యలు, ప్రైవేట్ రంగం సహకారం కలిసినప్పుడు రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు నారా లోకేష్.

# డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతాం: డీజీపీ జితేందర్

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్: డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతామని తెలంగాణ డీజీపీ జితేందర్ హెచ్చరించారు. డ్రగ్స్ వల్ల చాలా అనర్థాలు జరుగుతాయని అన్నారు. యువత వీటి బారిన పడొద్దని.. విలువైన జీవితాన్ని కోల్పోవద్దని సూచించారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రభుత్వం, పోలీసులు కృతనిశ్చయంతో పని చేస్తున్నారని అన్నారు. ఇవాళ(శనివారం) తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో డ్రగ్స్ అవేర్నెస్ వీక్‌ని డీజీపీ జితేందర్ ప్రారంభించారు. జూన్ 21వ తేదీ నుంచి 26వ తేదీ వరకు యాంటీ డ్రగ్ అవేర్నెస్ వీక్ నిర్వహిస్తున్నారు. వారోత్సవాల్లో భాగంగా డ్రగ్స్ వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై విద్యార్థులకు నార్కోటిక్ బ్యూరో అవగాహన కల్పించనుంది. డ్రగ్ అవేర్నెస్ వీక్‌లో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన, డైరెక్టర్ సందీప్ శాండిల్య, వివిధ కళాశాలల విద్యార్థులు, ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో దురదృష్టవశాత్తూ యువత డ్రగ్స్‌కు




అలవాటు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ మెంటల్ హెల్త్‌తో పాటు ఫిజికల్ హెల్త్‌ను నాశనం చేస్తుందని చెప్పారు. విద్యార్థులు మీ జీవితం అనే పుస్తకంలో మంచి విషయాలు మీరే రాసుకోవాలని సూచించారు. నో టు డ్రగ్స్ అనే నినాదం జనాల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఫ్రెండ్స్, కుటుంబ సభ్యుల్లో ఒక్కో విద్యార్థి పదిమందికి సే నోటు డ్రగ్స్ అని చెప్పాలని డీజీపీ జితేందర్ కోరారు.

### మాదక ద్రవ్యాల జోలికి వెళ్లవద్దు:సందీప్ శాండిల్య

విద్యార్థుల మాదక ద్రవ్యాల జోలికి వెళ్లవద్దని డైరెక్టర్ సందీప్ శాండిల్య అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. విద్యార్థులతో యాంటీ డ్రగ్ సోల్జర్స్‌గా సందీప్ శాండిల్య ప్రమాణం చేయించారు. డ్రగ్స్ వ్యతిరేకంగా పని చేస్తామని, మాదక ద్రవ్యాల జోలికి వెళ్లమని విద్యార్థులు ప్రమాణం చేశారు.

విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి: కలెక్టర్ హరిచందన

పాఠశాలల్లో డ్రగ్స్‌ని గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన సూచించారు. విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని కోరారు. డ్రగ్స్‌కి వ్యతిరేకంగా పని చేస్తామని విద్యార్థులతో కలెక్టర్ హరిచందన ప్రమాణం చేయించారు. సే నోటు డ్రగ్స్ అనే నినాదం అందరికీ చేరేలా చేయాలని అన్నారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం విద్యార్థులు అందరూ పని చేయాలని కలెక్టర్ హరిచందన కోరారు.

# సంపాదకీయం

## అంకెలు ఆమోదించని అచ్ఛేదిన్

'మోదీ పాలనపై సామాన్యుని సణుగుడు' (జూన్ 14, 'పళని పలుకు') అంకెల్లో ఎలా ప్రతిబింబిస్తుందో చూద్దాం. నిర్దుష్టమైన, నిరూపించదగిన డేటాపై నాకు మక్కువ ఎక్కువ. యదార్థాలను నొక్కి చెప్పేందుకు అంకెలను ప్రస్తావిస్తే చాలా మంది పాఠకులు నొసలు చిట్లించుకోవడం కద్దు. విద్యావంతులు సైతం అంకెలతో కూడిన డేటాను అయిష్టపడతారు. ఒక ఆర్థిక వ్యవస్థ వాస్తవ దృశ్యాన్ని పదాల కంటే అంకెలే సత్యసమ్మతంగా స్పష్టం చేస్తాయని నేను సునిశ్చితంగా విశ్వసిస్తాను. ప్రజల సంక్షేమమే సుపరిపాలనకు అంతిమ గీటురాయి అయినప్పుడు ఈ ప్రశ్న అనివార్యం: 'ఒక వ్యక్తికి కూడు, గూడు, గుడ్డ, విద్య, ఆరోగ్య భద్రత, రవాణా, కుటుంబ వేడుకలు, వినోద విహారాలు ఇత్యాది నిత్యావసరాలకు సరిపడా ఆదాయమున్నదా?' (ఈ రోజుల్లో నిత్యావసరాలుగా భావిస్తున్న ఇతర వ్యయాలను నేను పరిగణనలోకి తీసుకోలేదు). ఈ వ్యయాలపై ప్రామాణికమైన సమాచారం 'గృహ వినియోగ వ్యయ సర్వే' (హెచ్‌సీఈఎస్)లో లభిస్తుంది. నా దృష్టిలో ఆదాయం కంటే వినియోగ కొలమానా (మెట్రిక్ ఆఫ్ కన్సంప్షన్)లే సగటు కుటుంబ జీవన ప్రమాణాలు, నాణ్యతను నిర్ధారిస్తాయి. చివరి హెచ్‌సీఈఎస్‌ను 2023%-%24లో నిర్వహించారు. దేశ వ్యాప్తంగా 2,61,953 కుటుంబాల (1,54,357 గ్రామీణ, 1,07,596 పట్టణ) నుంచి ఆయా వినియోగ వ్యయాలకు సంబంధించిన వివరాలు సేకరించారు. కాకతాళీయంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం 2023%-%24లోనే పది సంవత్సరాల పాలనను పూర్తి చేసుకున్నది. హెచ్‌సీఈఎస్ డేటా సమగ్రమైనది. సగటు నెలవారీ తలసరి వినియోగ వ్యయం (ఎమ్‌పీసీఈ) ఆ సర్వేలో కీలకమైనది. ఒక నెలలో ఒక వ్యక్తి వినియోగ వ్యయం ఎంత అనేది అతడి/ఆమె జీవన ప్రమాణాలు, నాణ్యతను వెల్లడిస్తుంది. సదరు వ్యక్తి ధనికుడా, పేదవాడా లేక మధ్యతరగతికి చెందినవాడా అనేది నిర్ధారిస్తుంది. ఎమ్‌పీసీఈ వెల్లడించిన వాస్తవాలను సంగ్రహిస్తాను: ఒక వ్యక్తి చేసే వ్యయాన్ని అతడు/ఆమె ఆదాయానికి, తీసుకున్న రుణానికి ప్రాతినిధ్యంగా తీసుకోవాలి. ఈ ప్రకారం దిగువన ఉన్న పది శాతం మంది దినసరి వ్యయం రూ.50%-%100గా ఉన్నది. కొన్ని ప్రశ్నలు: రోజుకు 50 నుంచి 100 రూపాయల ఖర్చుతో సదరు వ్యక్తి ఎటువంటి ఆహారాన్ని తీసుకుంటాడు? ఎటువంటి నివాసంలో ఉంటాడు? ఎటువంటి వైద్య సేవలు పొందగలుగుతాడు? అవసరమైన ఔషధాలకు ఎంత సొమ్ము భరించగలుగుతాడు? పది శాతం జనాభా అంటే అల్పసంఖ్య కాదు. 14 కోట్ల మందికి సమానం. వారే ఒక ప్రత్యేక దేశంగా ఉంటే జనాభా పరంగా ప్రపంచంలో 10వ స్థానంలో ఉంటారు. మరి నీతి ఆయోగ్, ప్రభుత్వం మన దేశ జనాభాలో 'పేదలు' కేవలం 5 శాతం, అంతకంటే తక్కువ మంది మాత్రమే ఉన్నారని ఘంటాపథంగా చెబుతున్నాయి. ఈ వాదన క్రూరమైనది, కపటమైనది. సరే, రైతులు, ఆహారానికి సంబంధించిన గణాంకాలు చూద్దాం. ఇవి చాలా నిరాశాజనకంగా ఉన్నాయి. వ్యవసాయరంగ అభివృద్ధి చాలా ఆరోగ్యదాయకంగా ఉందని ప్రభుత్వం పదే పదే చెబుతోంది. నిజమేనా? మరి రైతన్న జీవితం ఆనందకరంగా ఉన్నదా? నాబార్డ్ డేటా (2021%-%22) ఏమి చెబుతున్నదో చూడండి: దాదాపు 55 శాతం వ్యవసాయ కుటుంబాలు రుణభారంతో కృంగిపోతున్నాయి. వ్యవసాయ కుటుంబాల సగటు రుణ భారం రూ.91,231. ఫిబ్రవరి 3, 2025న ప్రభుత్వం ఇచ్చిన ఒక సమాధానం ప్రకారం 13.08 కోట్ల మంది రైతులు వాణిజ్య బ్యాంకులకు రూ.27,67,346 కోట్లుబీ 3.34 కోట్ల మంది రైతు సహకార బ్యాంకులకు రూ.2,65,419 కోట్లు, 2.31 కోట్ల మంది రైతులు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులకు రూ.3,19,881 కోట్ల మేరకు బకాయిలు చెల్లించవలసి ఉన్నది. ప్రధానమంత్రి కిసాన్ యోజన నుంచి లబ్ధి పొందుతున్న రైతుల సంఖ్య ఒకే విధంగా ఉండడం లేదు. ఏప్రిల్ %-%జూలై 2022లో 10.47 కోట్ల మంది లబ్ధి పొందారు. 2023 (15వ విడత చెల్లింపు)లో ఈ లబ్ధిదారుల సంఖ్య 8.1 కోట్లకు తగ్గింది. ఫిబ్రవరి 2025 (19వ విడత చెల్లింపు)లో ఈ లబ్ధిదారుల సంఖ్య 9.8 కోట్లు అని ప్రభుత్వం చెప్పింది. ఈ లబ్ధిదారుల సంఖ్యలో హెచ్చుతగ్గులకు కారణమేమిటో ప్రభుత్వం చెప్పలేదు. కౌలుదారులు అయిన రైతులు ఈ పథకం నుంచి ఎలాంటి లబ్ధి పొందడం లేదు. కౌలు రైతులను ఉపేక్షించడం సమర్థనీయమేనా? యూపీఏ ప్రభుత్వ పంట బీమా పథకాన్ని మెరుగుపరిచి పునః ప్రవేశపెట్టింది. ప్రైవేట్ బీమా సంస్థలను అనుమతించింది. లాభాలు ఆశించకుండా, నష్టాలు వాటిల్లకుండా (నో ప్రాఫిట్, నో లాస్) ఉండేలా పంట బీమా పథకాలను రూపొందించి అమలుపరచాలని బీమా కంపెనీలను యూపీఏ ప్రభుత్వం ఆదేశించింది. మరి ఎన్డీఏ ప్రభుత్వం అమలుపరిచిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఒక దోపిడీ పథకంగా పరిణమించింది. రైతుల క్లెయిమ్‌లకు చెల్లించిన మొత్తం రైతుల నుంచి సేకరించిన మొత్తం ప్రీమియంల సొమ్ములో 2019%-%20లో 87 శాతం నుంచి 2023%-%24లో 56 శాతానికి తగ్గిపోయింది! గ్రామీణ శ్రామిక జనుల సామాజిక భద్రతకు ఆలంబనగా ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మూడు సంవత్సరాలుగా నిధుల కేటాయింపులు ఎదుగు బొదుగు లేకుండా నిలిచిపోయాయి. కోట్లాది మందిని ఈ పథకం పరిధి నుంచి తొలగించారు ఈ పథకం కింద ఏడాదికి సగటున 100 పని దినాలు కల్పించవలసి ఉండగా వాటి సంఖ్య 51కి తగ్గిపోయింది. ఈ సామాజిక భద్రతా పథకం నిధుల కొరతతో నీరుకారిపోతోంది. ప్రస్తుత ప్రభుత్వం ఒక్కొక్కరికి 5 కిలోలు చొప్పున, 80 కోట్ల మందికి ఉచితంగా ఆహార ధాన్యాలు సరఫరా చేస్తోంది. ఈ ఉదారతకు అర్హులైన పౌరులు ఇంకా పది కోట్ల మంది ఉన్నారు.

# ఎయిరిండియా రద్దుల పద్దు!




చూడబోతే ఎయిరిండియాకు కష్టాలన్నీ ఒక్కసారే కట్టగట్టుకుని వచ్చినట్టున్నాయి. ఈ నెల 12న గుజరాత్‌లో జరిగిన దురదృష్ట ఘటనలో 272 మంది మరణించిన తర్వాత ఎయిరిండియా విమానాలు ఎక్కాలన్నా, ప్రత్యేకించి ప్రమాదం సంభవించిన బోయింగ్ 787%-%8 డ్రీమ్‌లైనర్ రకం విమానాల్లో ప్రయాణించాలన్నా చాలామంది భయపడుతున్నారు. అందుకు తగినట్టే ఆ సంస్థ అంతర్జాతీయ, దేశీయ మార్గాల్లో వినియోగించే దాదాపు 90 విమాన సర్వీసుల్ని అంచెలంచెలుగా రద్దుచేస్తూ పోతోంది. శుక్రవారం కూడా ఎనిమిది విమానాలు రద్దయ్యాయి. నిర్వహణాపరమైన, సాంకేతికమైన సమస్యల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు సంస్థ చెబుతోంది. వీటికితోడు పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ఇరాన్ గగనతలాన్ని మూసివేయటం వంటివి కూడా విమాన సర్వీసుల రద్దుకు దోహదపడ్డాయి. జూలై రెండో వారం వరకూ అంతర్జాతీయ విమాన సర్వీసులు 15 శాతంమేర తగ్గించనున్నామని ఎయిరిండియా ప్రకటించింది. ప్రయాణికులు కూడా ఏమంత భరోసాతో లేరు. అసలు విమానయానమే వద్దనుకున్నవారు కొందరైతే, బోయింగ్ విమానాలు ఎక్కరాదని మరికొందరు నిర్ణయించుకుని ప్రయాణాలు రద్దుచేసుకున్నారు. విమానయాన సంస్థలను నియంత్రించే పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ (డీజీసీఏ) ఎయిరిండియా విమానాల్లో భద్రతకు సంబంధించిన ప్రధాన లోపాలేమీ లేవని, కేవలం నిర్వహణాపరమైన సమస్యలే ఉన్నాయని చెబుతోంది. భిన్న విభాగాల మధ్య సమన్వయం అవసరమవుతుందని సలహా ఇచ్చింది. ఎక్కడ ఏ చిన్న లోపాన్ని గమనించినా దాన్ని నమోదు చేయటం, వెనువెంటనే సరిదిద్దటం వంటివి జరగాలని సూచించింది. ఎయిర్‌లైన్స్ సంస్థలకు రేటింగ్ ఇచ్చే అంతర్జాతీయ స్వతంత్ర ఆన్‌లైన్ సంస్థ పరిశీలనలో ఇండిగో, ఆకాశ సంస్థలు ఏడు అంశాల్లో ఆరు పాయింట్లు సాధించాయి. స్పైస్ జెట్ ఏడుకు ఏడు పాయింట్లు పొందగా, ఎయిరిండియా కేవలం నాలుగు పాయింట్లే సాధించటం గమనించదగ్గ అంశం. ఇక బోయింగ్ డ్రీమ్‌లైనర్ భద్రతా లోపాలపై ఫిర్యాదు చేసిన ఇంజినీర్ జార్జి బార్నెట్ అనుమానాస్పద స్థితిలో నిరుడు మార్చిలో మరణించిన ఉదంతం కలవరపరుస్తుంది. ఆ సంస్థ క్వాలిటీ కంట్రోల్‌లో 32 ఏళ్లు పనిచేసిన బార్నెట్ రెండ్రోజులు విచారణకు హాజరై మూడో రోజు ఎందుకు తుపాకీతో కాల్చుకుంటాడన్నది ప్రశ్నార్థకమైంది. టాటా ఎయిర్‌లైన్స్‌గా ఉన్న సంస్థను 1953లో నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జాతీయం చేసి, ఎయిరిండియాగా నామకరణం చేశారు. దేశీయ విమాన సర్వీసుల కోసం ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ ఆవిర్భవించింది. ఈ రెండూ పబ్లిక్ రంగ సంస్థలు కావటంతో పౌర విమానయాన రంగంలో అవి దిగ్గజ సంస్థలుగా వెలిగాయి. కానీ దేశంలో ఆర్థిక సంస్కరణలు మొదలై విమానయానంలో ప్రైవేటు సంస్థలు ప్రవేశించటం, తక్కువ ధరకే ప్రయాణికులను చేరవేసే సంప్రదాయాన్ని ప్రారంభించటంతో అంతక్రితమే నష్టాలతో ఉన్న ఆ సంస్థ మరింతగా కుంగిపోవటం మొదలైంది. అసలు విమానయాన రంగంలో ప్రైవేటును అనుమతించినప్పుడే ఎయిరిండియా నిర్వహణను పూర్తిగా నిపుణులకు వదిలేయాల్సింది. కానీ పగ్గాలు ప్రభుత్వం దగ్గరే ఉండటం, దానికి లోబడి సంస్థ పనిచేయాల్సి రావటంతో ఎన్నో సమస్యలు చుట్టుముట్టాయి. టాటా సన్స్ 2022లో ఎయిరిండియాను తీసుకున్నప్పుడు విమానయాన రంగాన్నే సంపూర్ణంగా మారుస్తామని ప్రకటించింది. దశాబ్దాల అసమర్థ ఉద్యోగస్వామ్యాన్ని తొలగించి, గర్వించదగిన గొప్ప సంస్థగా తీర్చిదిద్దుతామని తెలిపింది. మూడేళ్లు గడిచాయి. కానీ చెప్పుకోదగ్గ మార్పుల జాడలేదు. అలాగని ఎయిరిండియా ఏమీ చేయలేదని కాదు. సిబ్బందికి పునఃశిక్షణనిచ్చింది. వారి యూనిఫాంని మార్చింది. యాప్‌ను సరికొత్తగా తీసుకొచ్చింది. అయితే, ప్రాణం మీదికొచ్చే ప్రమాదాలు జరగలేదన్న మాటేగానీ లోపాల పరంపర గురించిన ఫిర్యాదులు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. ఒదులో పారిశుద్ధ్యం మొదలుకొని విరిగిపోయిన సీట్లు, నాసిరకం ఉపకరణాలు వగైరాలున్నాయి. అయినా పెద్దగా ఫలితం లేదు. ఇక అస్వస్థతగా ఉండి సెలవు పెట్టినవారిని సైతం ఒత్తిడి తెచ్చి విధినిర్వహణకు పిలిచిన సందర్భాలున్నాయని పైలెట్ల ఫిర్యాదు. ఇవన్నీ విడివిడి ఘటనలుగా కొట్టిపారేయటం కాక వాటివెనక అల్లుకునివున్న నిర్లక్ష్యాన్నీ, అలసత్వాన్నీ సకాలంలో గమనించుకుంటే పరిస్థితి మెరుగుపడేది. నిరుడు ఢిల్లీ%-%శాన్‌ఫ్రాన్సిస్కో సర్వీస్ విమానం ఇంజన్ వైఫల్యం కారణంగా రష్యాలో రోజుల తరబడి నిలిచిపోయింది. మరుగుదొడ్లు పనిచేయక చికాగోకు బయల్దేరిన విమానం కాసేపటికే వెనుదిరిగింది. టాటా బ్రాండ్‌కు మార్కెట్‌లో మంచి పేరుంది. వాటి ఉత్పత్తులపై వినియోగదారుల్లో విశ్వాసం ఉంది. ఎయిరిండియా దాన్ని అందుకోలేకపోయింది. నిరుడు మే నెలలో ముంబై%-%లండన్ సర్వీసు బోయింగ్ 787 విమానంలో తలుపు సరిగా పనిచేయటం లేదంటూ ఫిర్యాదు చేశాక, దాన్ని వెనక్కు తీసుకోవాలని తమపై తీవ్రంగా ఒత్తిడి తెచ్చారని, నిరాకరించినందుకు షోకాజ్ నోటీసులు జారీచేసి, 48 గంటలు దాటకుండా ఉద్యోగం నుంచి తొలగించారని సీనియర్ ఫ్లయిట్ అటెండెంట్లు ఇద్దరు ఈ మధ్యే ప్రధాని నరేంద్ర మోదీకి ఫిర్యాదు చేయటం గమనించదగ్గది. ప్రవర్తన సరిగా లేకపోవటం, విధి నిర్వహణ సక్రమంగా చేయక పోవటం వంటి కారణాలతోనే వారిని తొలగించామని సంస్థ సంజాయిషీ ఇస్తోంది. అంతా సవ్యంగా గడిచినంతకాలం నిర్వాహకులు తమను తాము అభినందించుకుంటూ కాలం గడుపుతారు. ఎప్పటికప్పుడు తనిఖీ చేసే నియంత్రణ వ్యవస్థ ఉంటే ఇలాంటివి చోటుచేసుకోవు. ఈ విషాద ఘటన నుంచి అయినా గుణపాఠం నేర్చుకోవాలి. అత్యంత జాగరూకతతో మెలగాలి.

# అద్భుతమైన ఆరోగ్య విజ్ఞానం.. యోగా




ప్రపంచానికి భారతదేశం అందించిన అద్భుతాలలో ఒకటి యోగా.. మానవ మానసిక, శారీరక ప్రశాంతతకు, ఆరోగ్యానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుంది.. ప్రతిరోజు యోగా సాధన చేయడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. మన ఉరుకుల, పరుగుల జీవితంలో పది నిమిషాల పాటు యోగాకు సమయం కేటాయిస్తే వందేళ్లు ఆరోగ్యం మన సొంతం అవుతుంది. మనిషి శారీరక, మానసిక ఆరోగ్యానికి క్రమబద్ధమైన జీవన శైలికి యోగా ఒక టానిక్‌లా పనిచేస్తుంది. ఒత్తిడిని దూరం చేస్తుంది. ప్రశాంతతను చేకూరుస్తుంది.

**యోగాంధ్ర.. ఒక ప్రపంచ రికార్డు**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జూన్ 21న ఘనంగా జరుపుకోనున్నారు.. యోగా వల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రజలను చైతన్యం చేయడమే యోగా రోజు గుర్తుచేసుకోవడమే ముఖ్య ఉద్దేశం. యోగా అనే పదం సంస్కృతం నుంచి వచ్చింది.

**టీచర్లపై పర్యవేక్షణకు.. కొత్త మెషీన్లు అవసరమా?**

**ప్రతిరోజూ యోగా చేస్తే..**

పూర్వీకులు మనకు అందించిన అద్భుతమైన ఆరోగ్య విజ్ఞా నమే యోగా.. సాధారణంగా ఆరోగ్యం అంటే అందరూ శరీరానికి సంబంధించిందని అనుకుంటారు.. కానీ నిజమైన ఆరోగ్యానికి మూలాలు మనసులో ఉంటాయి. మనసు నిర్మలంగా, నిశ్చలంగా ఉన్నచోట వ్యాధులకు ఆస్కారం చాలా తక్కువ. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే మనం సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే మనం సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నట్టు.. యోగా మనిషి విశ్లేషణ సామర్థ్యాన్ని సృజనాత్మకతను ఉత్పాదకత స్థాయిని పెంచుతుంది. యోగా సాధన ఒత్తిడిని దూరం చేయడంతో పాటు క్లిష్ట పరిస్థితుల్ని తట్టుకునే సామర్థ్యాన్ని పెంచే ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. ప్రతిరోజు కొన్ని నిమిషాల పాటు యోగా చేస్తే వారి మెదడు చురుగ్గా పనిచేస్తుంది. శరీరాన్ని మనసును బ్యాలెన్స్ చేసే శక్తి యోగాభ్యాసానికి మాత్రమే ఉంటుంది. యోగా మానసిక ప్రశాంతత, మతిమరపు, ఏకాగ్రత కుదరకపోవడం లాంటి సమస్యలకు మంచి మందులాగా పని చేస్తుంది. యోగా సాధనతో ఆక్సిజన్ సరఫరా పెరిగి మెదడు చురుగ్గా మారుతుంది. డిప్రెషన్ లాంటి సమస్యలు దరిచేరవు..

**మనిషి తెలివి.. ఏ సాంకేతికతకూ లేదు!**

**అభ్యసన సామర్థ్యాన్ని పెంచి..**

యోగాను ఎంత ఎక్కువగా సాధన చేస్తే మానసిక ప్రశాంతత అంతగా ఎక్కువ పెరుగుతుంది. యోగా సాధన తర్వాత మనిషి మనస్సు ప్రశాంతంగా మారడంతో పాటు సా నుకూల దృక్పథం పెరుగుతుంది. ఒత్తిడిని దూరం చేస్తుంది. ప్రశాంతతను చేకూరుస్తుంది. కొన్ని సందర్భాలకు ఒత్తిడి వల్ల పనులు త్వరగా పూర్తవుతాయి. నిజానికి స్ట్రెస్ అనేది తరతరాల నుంచి వారసత్వంగా వస్తుంది. ఒక స్థాయి వరకు ఒత్తిడి మంచిదే అయినా అది నిత్య జీవితంలో భాగం అయిపోతే పరిస్థితి చేయి దాటిపోతుంది. ఒత్తిడి.. శరీరంలో ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. కానీ ఈ ఒత్తిడిని తట్టుకుని ధైర్యంగా నిలబడిన వ్యక్తులు ఉన్నత స్థానాలకు చేరుతారు.. ఇలాంటి ఒత్తిడిలు అన్నీ యోగాతో మాయం అవుతాయి. ప్రశాంత వాతావరణంలో యోగా టెక్నికలు, మెడిటేషన్ సాధన చేయడం, క్రమబద్ధమైన శారీరక కదలికల వల్ల మెదడు రిలాక్స్ అయి ఒత్తిడి దానంతట అదే దూరం అవుతుంది. అంతేకాక ఈ యోగా సాధన ద్వారా అవయవాలు నాడీ కేంద్రాల మధ్య సమన్వయం మరింత పెరుగుతుంది. నరాల్లో కొత్త ఉత్తేజం నిండి మెదడు, శరీరం మనుసుకు కొత్త శక్తి వస్తుంది. యోగా మనిషి జ్ఞాపక శక్తిని, అభ్యసన సామర్థ్యాన్ని మేధోశక్తిని పెంచడంతో పాటు కంటి చూపును మెరుగుపరుస్తుంది.

**చక్కని తెలుగు మాట్లాడితేనే.. చక్కని ఇంగ్లీష్ మాట్లాడగలరు!**

**యోగాతో సంపూర్ణ ఆరోగ్యం..**

యోగా భారత సాంప్రదాయక విద్యలో తప్పనిసరి.. ఈ యోగా నేడు ప్రతి ఒక్కరిపై ప్రభావం చూపుతుంది. యోగా ద్వారా సంపూర్ణంగా, ఆరోగ్యంగా మనిషి ఉంటాడనే నమ్మకం ఉంది. వివిధ రకాల ఆసనాలు యోగాతో ముడిపడి ఉన్నాయి. యోగా వలన జ్ఞానం, వృద్ధి చెందుతుంది. అవయవాలు సక్ర మంగా పనిచేస్తాయి. ఆందోళన, ఆత్రుత వ్యక్తిలో దాగి ఉన్న ప్రతిభను నాశనం చేస్తుంది. యోగా లాంటి ఒత్తిడిలు, టెన్షన్ లు, ఆలోచనలను దూరం చేసి మనిషిలో దాగి ఉన్న అద్భుతమైన శక్తులని బయటకు తీసుకొస్తుంది. సామాజిక బంధాలు బలోపేతం చేయడంతోపాటు విశ్వాసాన్ని పెంపొందిస్తుంది. యోగాకున్న సమగ్రత, సంపూర్ణత్వం ఇతర వ్యాయామాలకు ఉండవు.. శారీరక వ్యాయామం మించిన ప్రయోజనాలు ఉన్నందునే పాశ్చాత్య ప్రపంచం కూడా యోగా పట్ల ఆకర్షితులవుతున్నారు.. యోగాసనాల వలన రక్త ప్రసరణ సరిగ్గా జరుగుతుంది. దీని వల్ల శరీరం నుండి విషపదార్థాలు వేగంగా బయటకు వెళ్లిపోతాయి. మనసును శ్వాస ప్రక్రియపై చేసి ఏకాగ్రత సాధన చేయడం వల్ల మానసిక ప్రశాంతత పెరుగుతుంది. యోగాతో సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక బలంతో నిత్యం యవ్వనంగా జీవించవచ్చును. ప్రతిరోజు కొద్దిసేపు యోగా చేస్తే వైద్య నిపుణుల దగ్గరకు వెళ్లవలసిన అవసరం ఉండదు. కళ్లు మూసుకొని ఏ ఆలోచనలు లేకుండా యోగా చేయడం ఉత్తమం. అందుకే మనం ప్రతిరోజు యోగా సాధన చేద్దాం. శారీరక, మానసిక రుగ్మతలను దూరం చేసుకుందాం.

# యోగాంధ్ర.. ఒక ప్రపంచ రికార్డు

యోగా ప్రాధాన్యతను ఎంతో ముందు గుర్తించిన కొద్దిమంది రాజకీయ నాయకుల్లో సీఎం చంద్రబాబు ఒకరు.. ఆరోగ్యానికి దివ్య ఔషధం అయిన యోగాని ప్రతి ఒక్కరూ తమ జీవన మార్గంలో యోగా అభ్యసనాన్ని భాగం చేసుకోవాలన్నదే సీఎం ఆకాంక్ష. యోగాంధ్ర-2025ను ఆచరించేలా విశ్వవ్యాప్తం చేసి ప్రపంచ ప్రజలు సుఖ, సంతోషాలతో పాటు రాష్ట్రంలో ప్రజలు మంచి ఆరోగ్యవంతులుగా తయారు కావడానికి సియం చంద్రబాబు ఒక బృహత్తర యజ్ఞాన్ని చేపట్టారు.

అద్భుతమైన ఆరోగ్య విజ్ఞానం.. యోగా

స్వర్గీయ నందమూరి తారకరామారావు 1987లో యోగాకి గుర్తింపు ఇస్తూ 25 ఆఫ్ 1987 చట్టంలో ఆంధ్రప్రదేశ్ యోగాధ్యయన పరిషత్‌ను స్థాపించారు. ఆ పరిషత్ అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు 1999లో ఒక మాస్టర్ ప్లాన్‌కి ఆమోదం తెలిపారు. ఇప్పుడు ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్ వైపు అడుగులు వేయాలనే ధృడ సంకల్పంతో ఆయన నేడు జరుగుతున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని గ్లోబల్ రికార్డు నెలకొల్పే విధంగా ఒక ఛాలెంజ్‌గా తీసుకుని నిర్వహిస్తున్నారు..

టీచర్లపై పర్యవేక్షణకు.. కొత్త మెషీన్లు అవసరమా?

చరిత్రకెక్కనున్న విశాఖ యోగా..

నేడు విశాఖలో ఆర్.కే బీచ్ నుంచి భీమిలి వరకు 26 కిలోమీటర్ల పరిధిలో 247 కంపార్ట్ మెంట్‌లలో 5 లక్షల మందితో నిర్వహిస్తున్న యోగా కార్యక్రమం ప్రపంచ రికార్డు సృష్టించను న్నది. రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మంది యోగాలో ప్రవే శించేలా అవగాహన, శిక్షణ కార్యక్రమాలు చేపట్టింది ప్రభుత్వం. ప్రస్తుత బిజీ జీవితంలో మనకు మనపై నియంత్రణ కలిగి, ప్రశాంతతో, ఏకాగ్రతతో, శారీరక, మానసిక ప్రశాంతతో అందరూ యోగాను అనుసరించి. ప్రభుత్వం చేపడుతున్న యోగా కార్యక్రమం వల్ల యోగాంధ్రగా రాష్ట్రానికి ప్రపంచంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు వచ్చే అవకాశముంది.

మనిషి తెలివి.. ఏ సాంకేతికతకూ లేదు!

177 దేశాల్లో యోగానుబంధం..

నేడు మానవుడి ఆధునిక జీవన శైలిలో ఒత్తిడి, మానసిక ఆందోళనలు సర్వసాధారణంగా మారిపోయాయి. ఈ నేపథ్యంలో అంతర్గత శాంతికి, శారీరక ఆరోగ్యానికి యోగా ఒక దివ్యౌషధంగా నిలుస్తోంది. ప్రాచీన భారతదేశపు ఆధ్యాత్మిక వారసత్వంగా ఆవిర్భవించిన యోగా, నేడు ప్రపంచ వ్యాప్తంగా 177 దేశాలకు పైగా మిలియన్ల మంది జీవితాల్లో విడదీయరాని బంధంగా మారింది. విశాఖలో నేడు జరుగుతున్న అంతర్జాతీయ యోగా కార్యక్రమానికి దేశ ప్రధాని మోడీ హాజరవుతున్నారు.. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరిపే ఆలోచనను భారత ప్రధాని నరేంద్ర మోడీ 2014 సెప్టెంబర్ 27న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ప్రతిపాదించగా, 2014 డిసెంబర్‌లో, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 177 దేశాల మద్దతుతో జూన్ 21 ని అంతర్జాతీయ యోగా దినంగా ప్రకటించింది.

చక్కని తెలుగు మాట్లాడితేనే.. చక్కని ఇంగ్లీష్ మాట్లాడగలరు!

40 దేశాల ప్రతినిధులు..

ప్రధాని నరేంద్ర మోడీ సూచన మేరకు 2015 జూన్ 21 నుంచి ప్రతి ఏటా ప్రభుత్వ ప్రమేయంతో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అప్పటి నుంచి ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది యోగా చేయడం ప్రారంభమైంది. ఇది భారత దేశానికి గర్వకారణం. విశాఖలో జరిగే యోగా కార్యక్రమంలో 40 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొననున్నారు.. యోగా కేవలం ఒక వ్యాయామ పద్ధతి కాదు, అది ఒక జీవన విధానం. యోగా ప్రాచీన భారత దేశంలో




ఏర్పడిన ఒక జీవన విధానం. ప్రపంచంలోని అనేక దేశాల్లో యోగా శిబిరాలు, ప్రజా కార్యక్రమాలు, స్కూల్స్, యూనివర్సిటీలు, ప్రభుత్వ స్థాయిలో యోగా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

ఆరోగ్యానికి మార్గదర్శిని

యోగా ద్వారా భారతదేశం తన సాంస్కృతిక శక్తిని ప్రపంచానికి పరిచయం చేసింది. అంతర్జాతీయ యోగా దినోత్సవం ఒక ప్రత్యేకమైన అవకాశంగా నిలుస్తోంది. మన పూర్వీకులు అనుసరించిన ఈ అమూల్యమైన పద్ధతిని మనం జీవితంలో అమలు చేస్తే, శారీరకంగా, మానసికంగా సమతుల్యం సాధించవచ్చు. ఆరోగ్యానికి మార్గదర్శిని అయిన అంతర్జాతీయ యోగా దినోత్సవం ద్వారా ప్రపంచం నేడు భారతీయ సంప్రదాయాన్ని గౌరవిస్తుంది. మనం దానిని పాటించడమే దేశానికి గౌరవం, మనకు ఆరోగ్యం.

రెండు కోట్ల మంది యోగాలో ప్రవేశం..

రైతులు, విద్యార్థులు, కార్మికులు ఇలా ప్రతి వర్గాన్ని యోగాంధ్రలో భాగం చేసే లక్ష్యంతోనే థీమ్ యోగా కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు.

### విశాఖ సాగర తీరంలో అపూర్వ ఘట్టం..

# 'యోగాంధ్ర' గిన్నిస్ రికార్డు కైవసం

ఏపీ కుటమి ప్రభుత్వం లో యోగాంధ్ర-2025 గిన్నిస్ రికార్డు నమోదు

విశాఖలో 3 లక్షల మందికి పైగా ప్రజల భాగస్వామ్యం

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు ఈ ఘనత

రామకృష్ణ బీచ్ నుంచి భీమిలి వరకు సాగిన యోగాసనాలు

గతంలో సూరత్‌లో నెలకొల్పిన రికార్డును అధిగమించిన ఏపీ



ఏపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'యోగాంధ్ర-2025' కార్యక్రమం సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పింది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం విశాఖపట్నం వేదికగా నిర్వహించిన ఈ బృహత్ యోగా ప్రదర్శన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. ఈ అపూర్వ కార్యక్రమంలో మూడు లక్షలకు పైగా ప్రజలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. విశాఖ నగరంలోని సుందరమైన రామకృష్ణ బీచ్ నుంచి భీమిలి వరకు విస్తరించిన సుదీర్ఘ మార్గంలో లక్షలాది మంది ప్రజలు ఏకకాలంలో వివిధ యోగాసనాలు వేశారు. క్రమశిక్షణతో, సమన్వయంతో సాగిన ఈ యోగా ప్రదర్శన చూపరులను అబ్బురపరిచింది. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఒకే చోట, ఒకే సమయంలో యోగా చేయడం ద్వారా గతంలో గుజరాత్‌లోని సూరత్‌లో నమోదైన రికార్డును 'యోగాంధ్ర-2025' అధిగమించడం విశేషం. ఈ భారీ జనసమీకరణతో గతంలో సూరత్‌లో 1,47,952 మందితో నెలకొల్పిన యోగా రికార్డును విశాఖ అధిగమించింది. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించింది. ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ గిన్నిస్ రికార్డు సాధించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ కీర్తి ప్రతిష్ఠలు అంతర్జాతీయ వేదికపై మరోసారి ఇనుమడించాయి. విశాఖ సాగర తీరం ఈ చారిత్రక ఘట్టానికి సాక్ష్యంగా నిలిచింది.

## మానసిక ఒత్తిడి కి యోగా దివ్య ఔషదం

# :- ఎమ్మెల్యే కేయి శ్యాంకుమార్

యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేయి



పత్తికొండ :- ఉరుకుల పరుగుల జీవితంలో మానసిక ఒత్తిడి కి యోగా దివ్య ఔషదం అని ఎమ్మెల్యే కేయి శ్యాంకుమార్ తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ పట్టణంలోని తెరుబజారు లో అధికారులు ఏర్పాటు చేసిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, తహసీల్దార్ హుసేన్ సాహెబ్, అర్బన్ సీఐ జయన్న, డియల్పిఓ వీరభద్రప్ప, ఎంపీడీఓ కవిత, డిప్యూటీ ఎంపీడీఓ నరసింహులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులతో కలిసి యోగా ఆసనాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మనకు ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కోనెందుకు మానసికంగా, శారీరకంగా ఉండేందుకు యోగా సాధన చేయాలని తెలిపారు. మానవ జీవనంలో యోగ సాధన కీలకంగా మారిందన్నారు . మనం ప్రశాంతంగా, ఆరోగ్యంగా జీవించడానికి యోగ సాధన తోడ్పడుతుంది అన్నారు. ఒత్తిడి, ఆందోళనల నుండీ ఉపశమనం పొందేందుకు ప్రతి ఒక్కరు యోగా చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రోజు 40 నిమిషాల పాటు యోగా చేయడం వల్ల మంచి ఆరోగ్యం పొందవచ్చని , అందరూ తమ తమ దినచర్యలో భాగంగా యోగాను అలవాటు చేసుకోవాలన్నారు. మన పూర్వీకుల నుండి వచ్చిన గొప్ప సంపద యోగ అన్నారు . ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమంలో అధికారులు, అనధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజలతొ కలిసి పాల్గొని గిన్నిస్ బుక్ ప్రపంచ రికార్డును నమోదు చేయాలని పిలుపునిచ్చారని ఆయన తెలిపారు . అందులో భాగంగానే ఈరోజు పత్తికొండలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించమన్నారు.



# గిన్నిస్ రికార్డ్ సాధించిన యోగాంధ్ర..

తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం అధ్యక్షులు,,, హనుమంతరావు చౌదరి



కర్నూలు :: ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర-2025 రికార్డు సృష్టించింది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖ వేదికగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ రికార్డు సాధించింది. 3.01 లక్షల మంది ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గతంలో సూరత్లో నిర్వహించిన యోగా రికార్డును (1.47 లక్షల మంది) ఇది అధిగమించింది. విశాఖ నగరంలోని రామకృష్ణ బీచ్ నుంచి భీమిలి వరకు లక్షల మంది ఒకే మార్గంలో యోగాసనాలు వేసి రికార్డు సృష్టించారు. దానికి మద్దతుగా కర్నూల్ నగరంలో ని స్టేడియంలో యోగా కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరు ఆరోగ్య కోసం భవిష్యత్తులో యోగా నేర్చుకోవాలని ఆరోగ్యంగా జీవించాలని మన యోగా ఆంధ్ర యోగ భారత్ అని ప్రపంచానికి చాటి చెప్పాలని ఈ హనుమంతరావు చౌదరి అన్నారు.



## యోగా ఆరోగ్యానికి చాలా ముఖ్యం

# అందరూ యోగా చేయండి బి.వీరభద్ర గౌడ్



ఆలూరు : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగ దినోత్సవం సందర్భంగా ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం నందు ఆలూరు ఎంపీడీవో ఆధ్వర్యంలో పెద్దఎత్తున యోగా కార్యక్రమంనిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగాఆలూరు తాలూకా తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బి.వీరభద్ర గౌడ్ అలాగే స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ కలెక్టర్ అజయ్ కుమార్, ఇతర ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు.ఈకార్యక్రమాన్ని ఉద్దేశించిఇంచార్జి వీరభద్ర గౌడ్ మాట్లాడుతూ యోగా ఆరోగ్యానికి చాలా ముఖ్యం అందరూ యోగా చేయాలని తెలియజేశారు. అనంతరం గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో వీరభద్ర గౌడ్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు కార్యకర్తలు, ప్రజలు,విద్యార్థులు,యువత తాలూకా స్థాయి వివిధ హోదాలలో ఉన్న ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు, ఐ టి డి పి, టీఎన్ఎస్ఎఫ్, టి ఎన్ టి యు సి, టిడిపి శోషల్ మీడియా అలాగే టిడిపి అనుబంధ సంఘాల నాయకులు,మండల యూత్ నాయకులు పాల్గొన్నారు.




# శ్రీసిటీలో వేడుకగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

శ్రీసిటీ, : :శ్రీసిటీలో శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అత్యంత వేడుకగా, ఉత్సాహంగా నిర్వహించారు. శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఉదయం 7 గంటలకు స్థానిక విజిటర్స్ సెంటర్ ఆవరణలో జరిగిన యోగా కార్యక్రమంలో సుమారు 270 మంది పాల్గొన్నారు. భారతదేశంలో ప్రారంభమైన పురాతన అభ్యాసన యోగాను ప్రోత్సహిస్తూ ఏటా అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నట్లు ఈ సందర్భంగా రమేష్ కుమార్ పేర్కొన్నారు. 'ఒకే భూమి, ఒకే ఆరోగ్యం కోసం యోగా' థీమ్‌గా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగా గురువు, ఏపీ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ కార్యదర్శి ఎ.కోదండం ప్రత్యేక అతిథిగా విచ్చేసి, కార్యక్రమంలో పాల్గొన్న వారికి సూర్య నమస్కారాలు, వివిధ శ్వాస వ్యాయామాల పట్ల శిక్షణ ఇవ్వడంతో పాటు యోగా వలన కలిగే పలు ప్రయోజనాలను వివరించారు. యోగా దినాన్ని పురస్కరించుకుని శ్రీసిటీ డైరెక్టర్ నిరీషా సన్నారెడ్డి తన సందేశంలో, యోగా ప్రాచీన భారతావని మానవాళికి అందించిన అమూల్య బహుమతి అని పేర్కొన్నారు. యోగా సాధన ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని పొందవచ్చన్నారు. దైనందిక జీవితంలో యోగాను ఒక భాగం చేసుకొని, తద్వారా మంచి ఆరోగ్యం, చక్కని మానవ సంబంధాలు, మంచి ఆలోచనలను పొందాలని సూచించారు. యోగ ప్రాముఖ్యత దృష్ట్యా శ్రీసిటీ నివాస సముదాయంలో సర్టిఫైడ్ ట్రైనర్ ద్వారా ప్రతిరోజూ యోగ తరగతులు నిర్వహిస్తున్నామని, శ్రీసిటీ కమ్యూనిటీ దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యోగా కార్యక్రమంలో




శ్రీసిటీ పరిశ్రమల ప్రతినిధులు, ఉద్యోగులు, పోలీసులు, స్థానిక వివిధ పాఠశాలల విద్యార్థులు, పరిసర గ్రామాల ప్రజలు ఎంతో ఉత్సాహంగా




పాల్గొన్నారు. నిర్వాహకులు వివిధ యోగా భంగిమలు కలిగిన చార్ట్ లను అభ్యాసకులకు అందించారు. శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ సురేంద్ర కుమార్ నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.





యోగా గురువు ప్రదర్శించే యోగాసనాల ప్రాముఖ్యత మరియు ప్రయోజనాలను అవినాష్ కన్న వివరించారు. ఇంకా వివిధ పరిశ్రమలలో యోగా దినోత్సవాన్ని జరుపుకున్నారు. హావెల్స్ లాయిడ్‌లో జరిగిన యోగా కార్యక్రమంలో ప్లాంట్ హెడ్ గిరీష్ చందర్, పలువురు సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో పాటు అన్ని విభాగాల ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలి పట్ల పెరుగుతున్న అవగాహన మరియు నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది.

### ఆయుర్వేద వైద్య శిబిరం..

యోగా వేడుకల అనంతరం విజిటర్స్ సెంటర్ ఆవరణలో ప్రత్యేక ఆయుర్వేద శిబిరం నిర్వహించారు. శ్రీసిటీలోని తులసి ఆయుర్వేద ఆసుపత్రికి చెందిన డాక్టర్ శివప్రసాద్, వైద్య బృందం ఇందులో పాల్గొన్నారు. యోగాకు హాజరైన పలువురికి ఇందులో వైద్య సేవలు అందించడంతో పాటు సహజ ఆరోగ్యం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి పద్ధతులపై అవగాహన కల్పించారు.

## బేస్తవారిపేటలో రోడ్డు ప్రమాదం.. ఒకరు మృతి...



బేస్తవారిపేట: ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం పూసలపాడు గ్రామ సమీపంలో క్రాంతి ట్రాన్స్ పోర్ట్ లారీని వెనకనుంచి కారు ఢీకొట్టిన సంఘటనలో ఓ మహిళ మృతి చెందగా మరో ముగ్గురికి గాయాలయ్యాయి. గాయపడ్డ వారందరిని స్థానిక కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు అందరూ పొన్నూరుకు చెందినవారుగా పోలీసులు గుర్తించారు. వ్యక్తిగత పనులపై వీరు నంద్యాలకు వెళుతుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## హెడ్.కానిస్టేబుల్ కె.శ్రీనివాసులుమృతి .



ఆత్మకూరు నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ నందుపనిచేయుచున్న హెడ్ కానిస్టేబుల్.28 46 కె.శ్రీనివాసులు గారు 19.05.25 న బిపి డౌన్ అయ్యి కిందపడి. తలలో బ్లడ్ క్లాట్ అయి హాస్పిటల్ లో చేర్పించగా నిన్నటి రాత్రి 8:30 గంటలకు కర్నూలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ అనారోగ్య కారణంగా చనిపోవడం జరిగింది .ఎస్పి సర్ ఆదేశాల మేరకు ఈ దినము ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ సార్ మరియు నేను ఆత్మకూర్ టౌన్ సిఐ రాము మరియు ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి కర్నూలు నందు చనిపోయిన శ్రీనివాసులు గారి ఇంటికి వెళ్లి నివాళులర్పించి ఎస్పి సర్ పంపిన ప్రభుత్వ లాంఛనాలతో అంత్య క్రియలు చేయమని పోలీస్ గార్డెన్ ఏర్పాటు చేసి మరియు ఎస్పీ సార్ ఇచ్చిన లక్ష రూపాయలు శ్రీనివాసులు భార్యకు ఇవ్వడమైనది . శ్రీనివాసులు గారి సర్వీస్ నందు ప్రభుత్వం తరపున రావలసిన అన్ని బకాయిలు మరియు సదుపాయాలను కల్పిస్తామని ఎస్పి సర్ చెప్పినట్టు తెలియజేయడమైనది.



## శ్రీమతి బుట్టా రేణుక గారి జన్మదినం సందర్భంగా శ్రీ శ్రీ నీలకంటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



కర్నూలు జిల్లా : ఎమ్మిగనూరు మాజీ పార్లమెంట్ సభ్యురాలు, ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి జన్మదినం సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కామర్తి నాగేశప్ప గారి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీమతి బుట్టా రేణుక గారి దీర్ఘాయుష్షుతో కూడిన ఆరోగ్యవంతమైన జీవితం, ప్రజాసేవలో మరింత శక్తి సామర్థ్యాలతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మరియు నియోజకవర్గ యువజన అధ్యక్షుడు డి. నజీర్ అహ్మద్, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు ఎం.కె. శివప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి కదిరి కోట సునీల్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షుడు బజారి రెడ్డి, 22వ వార్డు కౌన్సిలర్ డిష్ కేశవరెడ్డి, పట్టణ సీనియర్ నాయకులు పాల శ్రీనివాస్ రెడ్డి, పట్టణ యువ నాయకులు వెంకటాపురం రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి కరే రాము, పట్టణ కార్యదర్శులు జెరూబండి రఘువీర, కోట గణేష్, పట్టణ కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, బుట్టా ఈరన్న, నాయకులు కనికె నాగరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

కర్నూలు జిల్లా : అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు అందరితో కలిసి యోగాసనాలు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు సీఎం చంద్రబాబు గారి నేతృత్వంలో యోగేంద్ర అద్భుతంగా నిర్వహించారుబి ఆరోగ్యానికి యోగ ఒకటే సరైన మార్గమని, ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగ కచ్చితంగా చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ 11వ యోగ దినోత్సవం సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక జూనియర్ కాలేజీ మైదానంలో నిర్వహించిన యోగ కార్యక్రమంలో ఆయన పాల్గొని యోగ ఆసనాలు ప్రజలు విద్యార్థులతో కలిసి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రతిరోజు యోగ చేయడం వల్లఆరోగ్యంతో పాటు ఆలోచన శక్తి పెరుగుతుందన్నారు. మరుతున్న కాలానికి అనుగుణంగా శ్రమించే శక్తి ప్రతి ఒక్కరిలోనూ క్షీణించిపోతుందని, దాన్ని పెంపొందించుకునేందుకు ప్రతిరోజు యోగ సాధన అవసరమన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం లో మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు పాల్గొడానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు ఎంతో కృషి చేశారన్నారు. యోగేంద్ర కార్యక్రమం నెల రోజులపాటు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూరు పోలీస్ శాఖ అధికారుల యోగా అభ్యాసం .





ఆత్మకూరు : నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ప్రపంచ యోగా దినోత్సవ సందర్భంగా శనివారం నంద్యాల జిల్లా ఎస్పీ ఆత్మకూరు డిఎస్పి ఆదేశాల మేరకు ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ఆవరణంలో యోగ అభ్యసన చేశారు ఈ కార్యక్రమంలో డీఎస్పీ రామాంజి నాయక్ .టౌన్ సిఐ రాము .రూరల్ సురేష్ కుమార్ రెడ్డి . ఎస్సై వెంకట్ నారాయణ కన్రెడ్డి. ఏఎస్.ఐ హెడ్ కానిస్టేబుళ్లు. కానిస్టేబుళ్లు. ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వెలుగోడు మండలం గుంతకంధ్యాల గ్రామంలో ఎమ్మార్పీఎస్ కమిటీల ను ఏర్పాటు చేయడం జరిగింది-



వెలుగోడు : పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ,సలహా మేరకు వెలుగోడు మండలం గుంతకంధ్యాల గ్రామంలో జిల్లా ఉపాధ్యక్షులు వాదం నాగశేషులు మాదిగ అధ్యక్షతన వెలుగోడు మండలం ఇంచార్జి జిల్లా అధికార ప్రతినిధి భాషాపోగుల దరగయ్య మాదిగ మరియు కో ఇంచార్జి లు బి.ఆరోగ్యం, వెంకటేశ్వర్లు, వెంకటరమణ మాదిగలు ముఖ్య అతిధులుగా పాల్గొని మహిళా కమిటీ, ని ఏర్పాటు చేశారు.మహిళా కమిటీ అధ్యక్షురాలిగా కడతల .ఇందిరమ్మ ను ఎంపిక చేశారు.మిగతా నాయకత్వాన్ని ఎన్నుకోన్నారు.అదే విధంగా ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి. కమిటీలను ఏర్పాటు చేశారు. ఎం ఎస్ పికి కడతల .భాస్కర్ మాదిగను, ఎమ్మార్పీఎస్ కు మంద.మధు మాదిగలను మరియు ముఖ్య నాయకత్వాన్ని ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో గ్రామస్తులు పాల్గొన్నారు.



## శ్రీ భోగేశ్వర ఆలయ స్థలములు యోగాసనాలు



ఆలూరు : ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండల కేంద్రంలో11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆలూర్ జనసేన పార్టీ ఇంచార్జి తిర్నేకల్ వెంకప్ప అదేశాలు మేరకు చిప్పగిరి మండలం, చిప్పగిరి గ్రామం, శ్రీ భోగలింగేశ్వర ఆలయ స్థలం లో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కె చిరంజీవి మాజీ జెడ్పిటిసి ఏరూరు మీనాక్షి నాయుడు, చిప్పగిరి ఎస్ఐ శ్రీనివాసులు, టిడిపి ఎంపిటిసి యాలంకి రజని, ఎమ్మార్వో, ఎంపిడిఓ, టిడిపి నాయకులు జనార్ధన్ స్వామి, భోగేష్ పాల్గొని యోగాసనాలు ఆచరించారు. ఈసందర్భంగా మన శారీరక, మానసిక ఆరోగ్యం కోసం యోగాను మన జీవితంలో భాగంగా చేసుకోవాలని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కె చిరంజీవి పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం :- కార్నోలిష్



పత్తికొండ :- యోగాసనాలు చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ కార్నలిష్ తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన సిబ్బందితో కలిసి యోగాసనాలు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాసనాలు వేయడం ద్వారా శారీరక, మానసిక రుగ్మతలు దరిచేరవని తెలిపారు. అనంతరం వారు స్వచ్ఛాంధ్రా కార్యక్రమంలో భాగంగా కమిటీ పరిసరాలను ఊడ్చి శుభ్రం చేశారు. మొక్కలు నాటి నీళ్ళు పోశారు.

# యోగతో సంపూర్ణ ఆరోగ్యం



కర్నూలు :: యోగ ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమౌతుందని, విద్యార్థులు మంచి ఆరోగ్యంతో పాటు తెలివి తేటల కోసం నిత్యం యోగ సాధన చేయడం వల్ల చక్కని ప్రయోజనం ఉంటుందని కర్నూలు జిల్లా, కల్లూరు మండలం విద్యాధికారి వనీజ పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుని మండలంలోని ఉల్లిందకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు యం. లీలావతి ఆధ్వర్యంలో జరిగిన యోగ దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యోగాంధ్ర ద్వారా యోగ దశాబ్ది వేడుకలకు ఆంధ్రప్రదేశ్ ప్రపంచ కేంద్రం కావడం ఆనందదాయకమన్న ఆమె, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి స్ఫూర్తితో యోగ వేడుకల్ని మండలమంతా ఘనంగా నిర్వహించామని పేర్కొన్నారు. ఉల్లిందకొండ పాఠశాలలో చొరవ తీసుకుని చక్కని కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేసిన పాఠశాల సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల యోగ ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ప్రభుత్వం సూచించిన ప్రాథమిక యోగ విధానాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచి సుంకులమ్మ, గ్రామ సచివాలయ కార్యదర్శి చెన్నయ్య, గ్రామపెద్దలు సత్తెనమ్మ సహా గ్రామ వైద్యసిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గుడిపాడు గ్రామంలో ఘనంగా యోగ దినోత్సవం వేల్పులగోపాల్



కర్నూలు : : కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ గూడూరు రూరల్ మండలం గుడిపాడు గ్రామ సచివాలయం నందు 11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవం కార్యదర్శి గట్టన్న ఎంపీటీసీ ఎల్లేశ్వరి మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో యోగ నిర్వహించడం అనంతరం అమ్మ పేరు తో ఒక మొక్క నాటడం ర్యాలి నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి హాజరైన అసెంబ్లీ కో కన్వీనర్ వేల్పులగోపాల్ యోగతొనే ఆరోగ్యం అని ప్రజలందరు యోగ చేయడం ద్వార పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా 100 సంవత్సరాలు జీవించవచ్చని మన పూర్వికులు దీన్ని ఆచరించి చూపించారని మనం కూడ ఆ మహర్షుల అడుగుజాడల్లో నడవలని మన భారత ప్రధాని శ్రీనరేంద్రమోడి ఆంధ్రప్రదేశ్ విశాఖ కేంద్రంగా ప్రపంచ రికార్డు యోగ దినోత్సవాన్ని నిర్వహించారని తెలియజేసారు కార్యక్రమంలో నిలప్ప హెూమంత్ డాకన్న ఆనంద్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన డ్రోన్.. భారత్ దగ్గర ఈ తిరుగులేని ఈ ఆయుధం ఉందా?






భారతదేశం- పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు గణనీయంగా పెరిగాయి. టర్కీ, ఇతర దేశాల ఆయుధాలపై ఆధారపడటం ద్వారా పాకిస్తాన్ భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుంటోంది. అయితే భారతదేశం వారి డ్రోన్లన్నింటినీ ధ్వంసం చేసింది. ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన డ్రోన్ ఏదో మీకు తెలుసా? భారతదేశానికి అంత నమ్మదగిన ఆయుధం ఉందా? భారతదేశంలో ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన, ప్రమాదకరమైన డ్రోన్ %పీు%9 రీపర్ ఉందని తెలిస్తే ఆశ్చర్యపోతారు.

**ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన 9 రీపర్ డ్రోన్:**

9 రీపర్ ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన, అధునాతన డ్రోన్‌గా పరిగణిస్తారు. దీనిని అమెరికా నిర్మించింది. శత్రువును పర్యవేక్షించడానికి, గూఢచర్యం చేయడానికి, దాడి చేయడానికి ఉపయోగిస్తారు. ఈ డ్రోన్ చాలా ఎక్కువసేపు, చాలా ఎత్తులో ఎగురుతుంది. అదనంగా ఇది రహస్యంగా, ఖచ్చితత్వంతో శత్రు స్థానాలపై దాడి చేయగలదు. అమెరికాకు చెందిన %పీు%-9 రీపర్ డ్రోన్ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన, ప్రమాదకరమైన డ్రోన్‌గా పరిగణిస్తారు. 9 రీపర్‌ను అమెరికాకు చెందిన జనరల్ అటామిక్స్ ఏరోనాటికల్ సిస్టమ్స్ అభివృద్ధి చేసింది. ఈ డ్రోన్ గురించి అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే దాని శక్తి, పరిధి. 9 రీపర్ దాదాపు 1900 కి.మీ. విమాన పరిధిని కలిగి ఉంటుంది. 50,000 అడుగుల ఎత్తులో ఎగురుతుంది. దీని వేగం గంటకు దాదాపు 482 కిలోమీటర్లు. ఈ డ్రోన్ ఒకేసారి 1800 కిలోల ఇంధనంతో ఎగురుతుంది. అలాగే 1700 కిలోల ఆయుధాలను కూడా మోసుకెళ్లగలదు.

**దీనిని ఎలా నియంత్రిస్తారు?**

9 రీపర్‌ను ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లు నేలపై కూర్చుని వీడియో గేమ్ లాగా నియంత్రిస్తారు. దీని పొడవు 36.1 అడుగులు. రెక్కల వెడల్పు 65.7 అడుగులు, ఎత్తు 12.6 అడుగులు. దీని బరువు దాదాపు 2223 కిలోగ్రాములు. దీనికి 7 కఠినమైన పాయింట్లు ఉన్నాయి. ఇది 4 114 హెల్‌ఫైర్ క్షిపణులతో సాయుధమైంది. ఇవి ఖచ్చితమైన గాలి నుండి భూమికి దాడులను నిర్వహిస్తాయి. దీనితో పాటు, ఇది రెండు 12 పావ్‌వే లేజర్ గైడెడ్ బాంబులతో కూడా అమర్చబడి ఉంటుంది. ఈ ఆయుధాలు దానిని మరింత ప్రమాదకరంగా మారుస్తాయి.

**భారత్ వద్ద ఈ డ్రోన్ ఉందా?**

అయితే ఈ డ్రోన్ భారత్ వద్ద ఉందా? ముమ్ముందు అవును అనే చెప్పొచ్చు. ఎందుకంటే 9 రీపర్ డ్రోన్ కోసం భారతదేశం అమెరికా మధ్య ఇప్పటికే ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం మొత్తం విలువ దాదాపు రూ.34,500 కోట్లు. డ్రోన్ల నిర్వహణ, మరమ్మత్తు కోసం భారతదేశంలో ఒక ప్రత్యేక సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేశారు.

# తత్కాల్ టిక్కెట్లు బుక్ కావడానికి సులభమైన మార్గాలేంటో తెలుసా?

భారతీయ రైల్వేలు ప్రతిరోజూ కోట్లాది మంది ప్రయాణిస్తాయి. పండుగల సమయంలో రైలులో ప్రయాణికుల సంఖ్య అనేక రెట్లు పెరుగుతుంది. మీరు ధృవీకరించబడిన టికెట్ పొందడానికి చాలా కష్టపడాల్సి రావచ్చు. కన్ఫర్మ్ టికెట్ పొందడానికి మీకు తత్కాల్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉంది. కానీ తత్కాల్ టికెట్ బుక్ చేసుకోవడం కూడా అంత సులభం కాదు. కానీ చింతించాల్సిన అవసరం లేదు. కొన్ని ట్రిక్స్ గురించి తెలుసుకుందాం. దీని ద్వారా మీరు ఇతరులకన్నా చాలా వేగంగా తత్కాల్ టిక్కెట్లను (తత్కాల్ రైలు టికెట్ నిర్ధారించండి) బుక్ చేసుకోవచ్చు. అలాగే మీరు చాలా సులభంగా కన్ఫర్మ్ టికెట్ పొందుతారు.

**మీ ఇంటర్నెట్ కనెక్షన్‌ను తనిఖీ చేయండి**

రైలులో తత్కాల్ టిక్కెట్లు బుక్ చేసుకునే ముందు మీరు మీ ఇంటర్నెట్ కనెక్షన్‌ను తనిఖీ చేయాలి. తత్కాల్ బుకింగ్‌లో, మీకు సరైన సమయం 1-2 నిమిషాలు దొరకదు. అటువంటి పరిస్థితిలో ఈ సమయంలో మీ ఇంటర్నెట్ కనెక్షన్ డిస్‌కనెక్ట్ అవుతుంటే కష్టం అవుతుంది.

**లాగిన్ అవ్వడానికి సరైన సమయం ఏది?**

తత్కాల్ బుకింగ్ చేయడానికి మీరు సరైన సమయంలో లాగిన్ అవ్వాలి. %ూజ% కోచ్ కోసం తత్కాల్ బుకింగ్ ప్రతి రోజు ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుంది. అలాగే స్లీపర్ కోచ్ కోసం తత్కాల్ బుకింగ్ ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుంది. బుకింగ్ ప్రారంభానికి 2-3 నిమిషాల ముందు మీరు లాగిన్ అవ్వాలి.

**మాస్టర్ జాబితాను సిద్ధం చేయండి**

తన కస్టమర్లకు మాస్టర్ లిస్ట్ అనే ప్రత్యేక ఫీచర్‌ను అందిస్తుంది. దీనిలో వారు బుకింగ్ చేసే ముందు ప్రయాణీకుల అన్ని వివరాలను పూరించవచ్చు. ఇది బుకింగ్ సమయంలో మీ సమయాన్ని చాలా ఆదా చేస్తుంది.

**చెల్లింపును ఉపయోగించండి**

తక్షణ బుకింగ్ సమయంలో మీరు క్రెడిట్ లేదా డెబిట్ కార్డ్‌కు బదులుగా ద్వారా కూడా చెల్లింపు చేయవచ్చు. ఇది మీ సమయాన్ని ఆదా చేస్తుంది.



**టికెట్స్ పొందే అవకాశం:**

మీరు రెండు నగరాల మధ్య ప్రయాణించవలసి వస్తే ఈ స్టేషన్ల మధ్య రైళ్లలో దూర ప్రయాణ రైళ్ల కంటే టిక్కెట్లు పొందే అవకాశాలు పెరుగుతాయని గుర్తించుకోండి. బుకింగ్ సమయానికి ముందు తత్కాల్ టిక్కెట్లు పొందడానికి ఎక్కువ అవకాశం ఉన్న రైళ్లను మీరు ఎంచుకోవాలి.

# ఈపీఎఫ్‌వోలో ఈ ఐదు కీలక మార్పుల గురించి మీకు తెలుసా..?




ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ 2025 సంవత్సరంలో తన సభ్యుల కోసం అనేక ప్రధాన మార్పులను చేసింది. ఇది ప్రక్రియలను సులభతరం, డిజిటల్, పారదర్శకంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మార్పులు ఉద్యోగులకు మాత్రమే అనుకూలమైనవి కావు. కానీ అది వారి పొదుపు, పెన్షన్ సంబంధిత విషయాలను కూడా ప్రభావితం చేస్తుంది. ఈ ఐదు ప్రధాన మార్పులను మనం అర్థం చేసుకుందాం.

**మీ ప్రొఫైల్‌ను అప్‌డేట్ చేయడం సులభతరం:**

ఇప్పుడు మీ ప్రొఫైల్‌ను అప్‌డేట్ చేయడం చాలా సులభం అయింది. మీ యూనివర్సల్ అకౌంట్ నంబర్ ఆధార్‌తో లింక్ చేయబడి ఉంటే, మీరు మీ పేరు, పుట్టిన తేదీ, లింగం, జాతీయత, తల్లిదండ్రుల పేరు, వైవాహిక స్థితి, జీవిత భాగస్వామి పేరు, ఉద్యోగ ప్రారంభ తేదీ వంటి వివరాలను ఎటువంటి పత్రం లేకుండా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయవచ్చు. అయితే, అక్టోబర్ 1, 2017 కి ముందు సృష్టించబడిన వారు, కొన్ని సందర్భాల్లో కంపెనీ నుండి అనుమతి తీసుకోవలసి ఉంటుంది. ఈ మార్పు ఉద్యోగుల సమయం, శ్రమను ఆదా చేయడంలో సహాయపడుతుంది.

**పీఎఫ్ బదిలీ ప్రక్రియ వేగవంతం:**

గతంలో ఉద్యోగాలు మారేటప్పుడు పీఎఫ్ బదిలీ చేయడం సంక్లిష్టమైన, సమయం తీసుకునే ప్రక్రియ. దీనికి కంపెనీ ఆమోదం అవసరం. కానీ జనవరి 15, 2025 నుండి దానిని సులభతరం చేసింది. ఇప్పుడు చాలా సందర్భాలలో పాత లేదా కొత్త కంపెనీ ఆమోదం అవసరం ఉండదు. మీ ఆధార్‌తో లింక్ చేయబడి, వివరాలు (పేరు, పుట్టిన తేదీ, లింగం) సరిపోలితే, పీఎఫ్ బదిలీ వేగంగా జరుగుతుంది. ఇది మీ పొదుపు నిర్వహణ, కొనసాగింపును నిర్ధారిస్తుంది.

**కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థ**

జనవరి 1, 2025 నుండి కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థను ప్రారంభించింది. ఇప్పుడు పెన్షన్ ప్లాట్‌ఫామ్ ద్వారా నేరుగా ఏదైనా బ్యాంకు ఖాతాకు పంపబడుతుంది. గతంలో పెన్షన్ చెల్లింపు కోసం పెన్షన్ చెల్లింపు ఆర్డర్ ఒక ప్రాంతీయ కార్యాలయం నుండి మరొక ప్రాంతీయ కార్యాలయానికి బదిలీ చేయాల్సి వచ్చేది. దీని వలన ఆలస్యం జరిగింది. ఇప్పుడు ఈ ప్రక్రియ ముగిసింది. అలాగే, పెన్షనర్లు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌ను సులభంగా సమర్పించగలిగేలా కొత్త లింక్ చేయడం తప్పనిసరి.

**అధిక జీతంపై పెన్షన్ కోసం స్పష్టమైన నియమాలు:**

అధిక జీతం ఆధారంగా పెన్షన్ తీసుకోవాలనుకునే ఉద్యోగుల కోసం పెన్షన్ నియమాలను ?స్పష్టం చేసింది. ఇప్పుడు అందరికీ ఒకే ప్రక్రియ అనుసరించబడుతుంది. ఉద్యోగి జీతం నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువగా ఉండి, అతను అదనపు సహకారాలు చెల్లిస్తే అతను అధిక జీతంతో పెన్షన్ పొందవచ్చు. ప్రైవేట్ ట్రస్టులను నడుపుతున్న కంపెనీలు కూడా %జూఖీా% నియమాలను పాటించాల్సి ఉంటుంది. ఈ నియమం పెన్షన్ మొత్తాన్ని పెంచడంలో సహాయపడుతుంది.

**సరళీకృత ఉమ్మడి ప్రకటన ప్రక్రియ:**

జనవరి 16, 2025న జాయింట్ డిక్లరేషన్ ప్రక్రియను సులభతరం చేయడానికి కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఇప్పుడు తప్పు లేదా అసంపూర్ణ సమాచారాన్ని సరిదిద్దడం సులభం అవుతుంది. క్లెయిమ్‌ల ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా ఉంటుంది. ఈ మార్పులు ఉద్యోగులు, పెన్షనర్లకు సేవలను మరింత మెరుగుపరుస్తాయి.

# ఏసీ కంప్రెసర్ ఎందుకు పేలుతుంది..? ఈ జాగ్రత్తలు తప్పనిసరి.. లేకుంటే బ్లాస్టింగే!

ఈ రోజుల్లో వేడి ఎక్కువయ్యే కొద్దీ ఏసీ వాడకం అంతగా పెరుగుతోంది. దీనితో ఎయిర్ కండిషనర్లకు సంబంధించిన సంఘటనలు కూడా పెరుగుతున్నాయి. ఏసీ కంప్రెసర్ పేలుడు కారణంగా కూడా చాలా అగ్ని ప్రమాదాలు జరుగుతాయని టెక్ నిపుణులు చెబుతున్నారు.

**ఏసీ విషయంలో జాగ్రత్తలు అవసరం:**

ఎయిర్ కండిషనర్ వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే కొంచెం అజాగ్రత్తగా ఉన్నా %ూజ% బ్లాస్ట్ అయ్యే ప్రమాదం ఉంది. నిజానికి, ఏదైనా ఎలక్ట్రానిక్ వస్తువును సరిగ్గా నిర్వహించకపోతే అది పనిచేయకపోవడం సర్వసాధారణం. కానీ కొన్నిసార్లు ఈ సమస్య పెద్ద సమస్యగా మారవచ్చు. ప్రాణాలు పోయే సంఘటనలు కూడా జరగవచ్చంటున్నారు.

**కంప్రెసర్ ఎందుకు పేలుతుంది?**

ఎయిర్ కండిషనర్ కంప్రెసర్ పేలడం అనేది ప్రాణనష్టం, ఆస్తి నష్టానికి కారణమయ్యే తీవ్రమైన సంఘటన. ఇది సాధారణంగా కొన్ని తప్పులు, అజాగ్రత్త కారణంగా జరుగుతుంది. దీనిని నివారించడానికి సరైన సంరక్షణ, నిర్వహణ చాలా ముఖ్యమని ఏసీ టెక్నీషియన్స్ చెబుతున్నారు. కంప్రెసర్ పగిలిపోవడానికి ఇవి కొన్ని కారణాలు కావచ్చు.

**వేడెక్కడం:** కంప్రెసర్ బ్లాస్ట్ కావడానికి అధిక ఉష్ణోగ్రత ఒక ప్రధాన కారణం కావచ్చు. కంప్రెసర్ నిరంతరం అధిక ఉష్ణోగ్రత వద్ద నడుస్తుంటే, అగ్ని ప్రమాదం లేదా పేలుడు సంభవించే అవకాశాలు పెరుగుతాయి.

**నిర్వహణలో నిర్లక్ష్యం:** ఏసీని క్రమం తప్పకుండా సర్వీసింగ్ చేయకపోవడం మరియు నిర్వహించడం వల్ల కంప్రెసర్‌లో దుమ్ము, ధూళి మరియు ఇతర శిధిలాలు పేరుకుపోతాయి, ఇది కంప్రెసర్‌పై ఒత్తిడిని పెంచుతుంది మరియు అది విఫలమయ్యేలా చేస్తుంది.

**గ్యాస్ లీకేజ్:** కంప్రెసర్‌లో రిఫ్రిజెరాంట్ గ్యాస్ లీకేజ్ కావడం వల్ల కూడా పేలుడు సంభవించవచ్చు. లీకేజీ ఉంటే గ్యాస్ పీడనం అసాధారణంగా మారవచ్చు. ఇది కంప్రెసర్‌కు నష్టం కలిగించవచ్చు.

**వోల్టేజ్ హెచ్చుతగ్గులు:** తరచుగా వోల్టేజ్ హెచ్చుతగ్గులు కంప్రెసర్ పనితీరును ప్రభావితం చేస్తాయి. దానిని దెబ్బతీస్తాయి. ఇది చివరికి పేలుడుకు దారితీయవచ్చు.

**కూలింగ్ ఫ్యాన్ పనిచేయకపోవడం:** కంప్రెసర్ కోసం కూలింగ్ ఫ్యాన్ పనిచేయకపోవడం వల్ల కూడా ఓవర్ హీటింగ్, బ్లాస్ట్ సంభవించవచ్చు.

**కంప్రెసర్ బ్లాస్ట్‌ను నివారించడానికి మార్గాలు:**

**క్రమం తప్పకుండా సర్వీస్, నిర్వహణ:** మీ క్రమం తప్పకుండా సర్వీస్ చేయించుకోండి. ఇది కంప్రెసర్ శుభ్రపరచడం మంచిది. ప్రతి 6 నెలలకు లేదా కనీసం సంవత్సరానికి ఒకసారి ఒక ప్రొఫెషనల్ చేత సర్వీస్ చేయించుకోండి.

**సరైన వోల్టేజ్ ఉండేలా చూసుకోండి:** వోల్టేజ్ హెచ్చుతగ్గులు కంప్రెసర్ దెబ్బతినకుండా నిరోధించడానికి వోల్టేజ్ స్టెబిలైజర్‌ను ఉపయోగించండి.

**వోల్టేజ్ చెకింగ్:** వోల్టేజ్‌ని క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. అది అనుకూలంగా ఉందో లేదో నిర్ధారించుకోండి.

**గ్యాస్ లీకేజీని తనిఖీ చేయండి:** రిఫ్రిజెరాంట్ గ్యాస్ లీకేజీని



ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోండి. ఏదైనా లీకేజీ సంభవిస్తే, వెంటనే దాన్ని మరమ్మతు చేయండి. సర్టిఫైడ్ టెక్నీషియన్ నుండి మాత్రమే గ్యాస్ రీఫిల్లింగ్ చేయించుకోండి.

**ఎయిర్ ఫిల్టర్, కూలింగ్ కాయిల్స్ శుభ్రం చేయడం:** ఎయిర్ ఫిల్టర్, కూలింగ్ కాయిల్స్ ను క్రమం తప్పకుండా శుభ్రం చేయండి. ఇది కంప్రెసర్‌పై అదనపు ఒత్తిడిని కలిగించదు. ఇది సరిగ్గా పనిచేస్తుంది

**సరైన వెంటిలేషన్:** కంప్రెసర్, కండెన్సర్ యూనిట్ వేడెక్కకుండా నిరోధించడానికి చుట్టూ సరైన వెంటిలేషన్ ఉందని నిర్ధారించుకోండి. కంప్రెసర్‌ను ప్రత్యక్ష సూర్యకాంతిలో లేదా చాలా వేడిగా ఉండే ప్రదేశంలో ఉంచవద్దు.

**కూలింగ్ ఫ్యాన్‌ను తనిఖీ చేయడం:** కూలింగ్ ఫ్యాన్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. అది సరిగ్గా పనిచేస్తుందో లేదో నిర్ధారించుకోండి. కూలింగ్ ఫ్యాన్‌లో ఏదైనా సమస్య ఉంటే, వెంటనే దాన్ని రిపేర్ చేయండి.

# మీరు అంబానీ ఇంటికి వెళ్లాలనుకుంటున్నారా? కేవలం రూ.2తోనే చూడొచ్చు!



మీరు కూడా ముఖేష్ అంబానీ ఇంటికి వెళ్లాలనుకుంటే ఇప్పుడు మీ కోరిక నెరవేర్చుకోవచ్చు. అది కూడా కేవలం 2 రూపాయలలోనే. ఇప్పుడు మీరు ముఖేష్ అంబానీ పూర్వీకుల ఇంటిని సందర్శించవచ్చు. గుజరాత్‌లోని చోర్వాడ్‌లో ఉన్న ధీరూభాయ్ అంబానీ మెమోరియల్ హౌస్. ఒకప్పుడు ముఖేష్ అంబానీ, అతని కుటుంబం పూర్వీకుల నివాసం. ఇప్పుడు ప్రజల కోసం అందుబాటులో ఉంది. ముఖేష్ అంబానీ, అనిల్ అంబానీ తమ బాల్యాన్ని గడిపిన ప్రదేశం ఇదే. దాదాపు 100 సంవత్సరాల నాటి ఈ ఇంటి ధర దాదాపు 100 కోట్ల రూపాయలు ఉంటుందని చెబుతున్నారు.

**పూర్వీకుల ఇల్లు గుజరాత్‌లో ఉంది:** గతంలో అంబానీ కుటుంబ వ్యక్తిగత నివాసంగా ఉన్న ధీరూభాయ్ అంబానీ మెమోరియల్ హౌస్ ఇప్పుడు మ్యూజియంగా మార్చారు. ఈ రెండంతస్తుల భవనం గుజరాతీ శైలిని ప్రతిబింబిస్తుంది. ఇంటిలోని ప్రతి మూల అంబానీ కుటుంబం విజయాల కథను చెబుతుంది. దీనికి చెక్కతో చెక్కబడిన కిటికీలు, ప్రాంగణం, అందమైన తోట ఉన్నాయి. ఈ ఇల్లు ధీరూభాయ్ అంబానీ తండ్రి హీరాచంద్ గోర్ధన్‌భాయ్ అంబానీకి చెందినది. అలాగే ఇక్కడి నుండే అంబానీ కుటుంబం తమ ప్రయాణాన్ని ప్రారంభించింది. 2011 సంవత్సరంలో ఈ ఇంటిని పబ్లిక్ మ్యూజియంగా మార్చారు. ఇక్కడ ధీరూభాయ్ అంబానీ ఛాయాచిత్రాలు, ఆయన జ్ఞాపకాలు, అవార్డులు భద్రపరచబడ్డాయి. అమితాబ్ టియోటియా డిజైన్స్ సహాయంతో ఈ ఇంటిని పునరుద్ధరించారు. సౌర లైట్లు, టేకు కలప, పాత ఫర్నిచర్‌ను కూడా ఇందులో చూడవచ్చు. మీరు కూడా ఈ చారిత్రాత్మక ఇంటిని చూడాలనుకుంటే మంగళవారం నుండి ఆదివారం వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అక్కడికి వెళ్ళవచ్చు. టికెట్ ధర కేవలం రూ. 2 మాత్రమే. ఇక్కడ మీరు అంబానీ కుటుంబం స్ఫూర్తిదాయకమైన కథను కూడా తెలుసుకోవచ్చు. వారి జీవితానికి సంబంధించిన పుస్తకాలను కొనుగోలు చేయవచ్చు.

# భక్తుల పాలిట కొంగు బంగారం శ్రీ మానసా దేవి



: వరికుంటపాడు : భక్తుల పాలిట కొంగు బంగారం గా పిలవబడేటువంటి చల్లా వంశస్థుల ఆరాధ్య దేవతగా విరాజిల్లుతున్న శ్రీ మానసా దేవి అమ్మవారి బ్రహ్మోత్సవాల లో రెండవ రోజు శనివారం సందర్భంగా ఉదయం నుండి గణపతి పూజ, నవగ్రహ పూజ, శ్రీ సూక్తా, పురుష సూక్త, సర్పసూక్త, మానసా దేవి హెూమాలు, చండీ హెూమము, మహా నివేదనము వంటి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆలయానికి వచ్చినటువంటి భక్తులందరికీ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మధ్యాహ్నం శ్రీ అశ్వత్థ నారాయణ కళ్యాణమును అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుంచి గ్రామంలోని పురవీధులలో అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయానికి వచ్చినటువంటి భక్తులందరికీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రాంగణం పలు రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. ఆలయాన్ని పలు రకాల విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు.

# వీర శైవ విద్యార్థులకు ప్రతిభ అవార్డులు

ఆలూరు : శనివారం బళ్లారి లోని బసవ భవన్ నందు అఖిలభారత వీరశైవ లింగాయితీ సంఘము ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన్న ఈ సంవత్సరము ఎస్ ఎస్ ఎల్ సి నందు మంచి మార్కులు సాదించిన వీరశైవ విద్యార్థులకు ప్రతిభ అవార్డుల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నా ఆలూరు టీడీపీ ఇంచార్జ్ బి.వీరభద్ర గౌడ్ ,ఆలూరు నియోజకవర్గ వీరశైవ లిగాయితి కుటుంబ సభ్యులు తదితరులు.



# విజ్ఞాన పీఠం ఉన్నత పాఠశాలలో
# 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

కర్నూలు :కర్నూలు నగర శివారు జీ. పుల్లారెడ్డి నగర్ లోని విజ్ఞాన పీఠం ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో 11వ ప్రపంచ యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. 21-6-25 తేది ఉదయం 6:30 గంటలకు నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లాకు చెందిన సామాజిక కార్యకర్త అనంత విశ్వ ప్రసాద్ మాట్లాడుతూ యోగ అనేది మనిషిని మానసికంగా, శారీరకంగా వికసితం చేస్తూ , జీవితాన్ని సమగ్ర దిశలో పయనింప చేయడానికి ముఖ్యసాధనమని తెలిపారు. ఇది కేవలము వ్యాయామం కాదు. శరీరము ,బుద్ధి, మనస్సు మూడు బాగుంటేనే వికాసవంతుడవుతాడని కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా విజ్ఞాన పీఠం వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.రామిరెడ్డి మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఈరోజు ఐక్యరాజ్యసమితిలో యోగాను ఇంకా విస్తరించడానికి ప్రపంచవ్యాప్తంగా 177 దేశాలలో అందరి ఆరోగ్యం కోరుతూ ముందుకు వెళుతున్నారని తెలిపారు. యోగా అనేది ప్రపంచంతో ,ప్రకృతితో ఏకత్వమై కనుగొనే మార్గమని కూడా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ మద్దిలేటి , చంద్రమోహన్, సుబ్రహ్మణ్యం, రణధీర్ రెడ్డి, సుదర్శన్ రావు, స్వర్ణలత ,నాగేశ్వర్ రెడ్డి , శ్రీనివాస్ ,సోమయ్య, వంశీ రాఘవ , హిమాయత్ , రేణుకా, నాగిరెడ్డి, రఘు తదితరులు పాల్గొని ప్రసంగించారు

# యోగాసనాలతో సంపూర్ణ ఆరోగ్యం
# :- ఎంపీడీఓ విశ్వమోహన్



తుగ్గలి : యోగాసనాలు చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీడీఓ విశ్వమోహన్ తెలిపారు. మండల కేంద్రమైన తుగ్గలి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి సుధాకర్ రెడ్డి, యోగాంధ్ర నోడల్ అధికారి డా" అమర్నాథ్, మండల వ్యవసాయాధికారి సురేష్ బాబు, మండల విధ్యాధికారి రమావేంకటేశ్వర్లు గౌడ్, డిప్యూటీ ఎంపీడీఓ శ్రీహరి, సర్పంచ్ రవి, మాజీ జడ్పీటీసీ వరలక్ష్మి లు పాల్గొని, యోగా చేశారు. వ్యాయామ ఉపాధ్యాయుడు చందునాయక్ యోగాసనాలు వేయగా, అధికారులు, విద్యార్థులు అతనిని అనుసరించి యోగాసనాలు వేశారు. ఈసందర్భంగా డా" అమర్నాథ్ మాట్లాడుతూ యోగాసనాలు వేయడం ద్వారా శారీరక, మానసిక రుగ్మతలు దరిచేరవని తెలిపారు. ప్రతి ఒక్కరు రోజు యోగా చేయాలని ప్రత్యేక అధికారి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.



# అమలాపురం గ్రామంలో
# 11వ అంతర్జాతీయ యోగాంధ్ర దినోత్సవం.




ఆత్మకూరు : నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం అమలాపురం గ్రామంలోని 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా యోగాంధ్రకార్యక్రమం నిర్వహించారు. అమలాపురం గ్రామంలో ఎంపీపీ హైస్కూల్ ఆవరణములోయోగా 0ద్రదినోత్సవ కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాటిడిపి మండల అధ్యక్షుడు రోడ్డ రవీంద్రబాబు ఆధ్వర్యంలో రొడ్డ రవీంద్రబాబుయోగ శాసనాలు చేయగాఅతనిని అనుసరించుకొని ప్రతి ఒక్కరూ మహిళలు పురుషులు బాలురు యోగాసనాలు చేయడం జరిగింది.యోగ సనాలు చేయడ0 ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమానికి సచివాలయం రమణ. అమలాపురం గ్రామ సెక్రెటరీ రాజు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి భాష పోగు దరగయ్య.అంగన్వాడీ టీచర్స్ ఎం.కలావతి. కోడి బుజ్జి. బుక్ కీపర్ కోడిసుజాత. ఆశ వర్కర్ లక్ష్మీదేవి. విద్యా కమిటీ చైర్మన్ మల్లయ్య. వైస్ చైర్మన్ భాష పోగుల రాజు. మహిళలు పురుషులు ఎక్కువ సంఖ్యలు పాల్గొన్నారు.

# ఈ ద్విచక్ర వాహనాలకు అధిక డిమాండ్..
# దేశంలో అత్యధిక అమ్మకాలు!

భారతదేశం వరుసగా రెండవ సంవత్సరం ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల మార్కెట్‌గా నిలిచింది. గత సంవత్సరం భారతదేశంలో ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల అమ్మకాలు దాదాపు 20 శాతం పెరిగి దాదాపు ఏడు లక్షల యూనిట్లకు చేరుకున్నాయి. ఈ సమాచారం అంతర్జాతీయ ఇంధన సంస్థ నివేదికలో అందించింది. ప్రపంచ ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ మార్కెట్లో భారతదేశం అత్యధిక వృద్ధిని సాధిస్తోందని పారిస్‌కు చెందిన ఎనర్జీ రెగ్యులేటర్ తన గ్లోబల్ ఔట్‌లుక్-2025లో తెలిపింది.

**2024లో డిమాండ్ 10 శాతం పెరిగింది:**

గత సంవత్సరంతో పోలిస్తే ప్రపంచవ్యాప్తంగా త్రీ-వీలర్ మార్కెట్ ఐదు శాతం క్షీణించినప్పటికీ, ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ అమ్మకాలు 2024 నాటికి 10 శాతం కంటే ఎక్కువ పెరిగి 1 మిలియన్ వాహనాలను దాటవచ్చని అంచనా. మొత్తం త్రీ-వీలర్ అమ్మకాలలో ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ అమ్మకాలు దాదాపు నాలుగింట ఒక వంతు వాటా కలిగి ఉన్నాయి. 2023 నాటికి ఇది 20 శాతానికి పైగా పెరుగుతుంది. ఈ మార్కెట్ చాలా కేంద్రీకృతమై ఉంది. వీటిలో చైనా, భారతదేశం కలిసి మొత్తం ఎలక్ట్రిక్, సాంప్రదాయ త్రిచక్ర వాహనాల అమ్మకాలలో 90 శాతానికి పైగా వాటా కలిగి ఉన్నాయి. గత మూడు సంవత్సరాలుగా చైనాలో మూడు చక్రాల వాహనాల విద్యుదీకరణ 15 శాతం కంటే తక్కువగా స్తబ్దుగా ఉందని నివేదిక పేర్కొంది. 2023లో భారతదేశం చైనాను అధిగమించి ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల మార్కెట్‌గా అవతరించింది. 2024లో ఈ స్థానాన్ని నిలుపుకుంది. అమ్మకాలు సంవత్సరానికి 20 శాతం పెరిగి దాదాపు 700,000 వాహనాలకు చేరుకున్నాయి.

**డ్రైవ్ పథకం నుండి ప్రయోజనం పొందండి:**

2024 లో విద్యుత్ అమ్మకాలు రికార్డు స్థాయిలో 57 శాతం వాటాను కలిగి ఉంటాయి. ఇది గత సంవత్సరం కంటే మూడు శాతం ఎక్కువ. కొత్త డ్రైవ్ పథకం కింద విధాన మద్దతు కారణంగా ఈ పెరుగుతున్న ధోరణి కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది. ఈ పథకం కింద 2024లో వాణిజ్య ఉపయోగం కోసం 3,00,000 కంటే ఎక్కువ ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లకు మద్దతు ఇవ్వడానికి బడ్జెట్ కేటాయించింది చైనా, భారతదేశం, ఆగ్నేయాసియా ప్రపంచంలోనే అతిపెద్ద ద్విచక్ర, త్రిచక్ర వాహన మార్కెట్లు అని, 2024 లో ఈ వాహనాల ప్రపంచ అమ్మకాలలో

# ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూసేలా చేశారు

**ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు ప్రసంగం స్ఫూర్తి నింపింది**

**యోగాతో గిన్నీస్ బుక్ రికార్డ్ సాధించడం ఆనందంగా ఉంది**

**విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**




విశాఖపట్నం : 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రపంచం మొత్తం విశాఖపట్నం వైపు చూసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు చేశారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. శనివారం విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు పాల్గొన్న ఈ కార్యక్రమంలో తోటి ఎమ్మెల్యేలు, మంత్రులతో కలిసి యోగా చేశారు. ట్రైనర్స్ చెప్పినట్టుగా ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాకున్న ప్రాముఖ్యతను ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచానికి తెలియజెప్పారన్నారు. యోగా డేను 130 దేశాల్లో జరుపుకోవడం మామూలు విషయం కాదన్నారు. యోగాతో గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించడం ఆనందంగా ఉందన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రసంగాలు అందరిలో స్ఫూర్తి నింపాయన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మంత్రి నారా లోకేష్ పాత్ర ఎంతో ఉందన్నారు. ప్రధాని మోదీ ఆయన్ని ప్రసంశించడం మంత్రి లోకేష్ పనితీరుకు నిదర్శనమన్నారు. యోగా శారీరక, మానసిక ఆరోగ్యం పొందవచ్చని అందుకే ప్రధాని మోదీ గత పదేళ్లుగా యోగాను ప్రోత్సహిస్తున్నారన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ప్రజలు ప్రతి రోజు యోగా చేసే విధంగా అవగాహన కల్పించడంతో పాటు.. ఇందుకోసం కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# ఒక్క రోజుతో యోగా ఆగకూడదు

**సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతి రోజు యోగా చేయాలి**

**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు**

**నసనకోట ఎంజేపీ పాఠశాలలో యోగాంధ్ర కార్యక్రమం**

**పిల్లలతో కలిసి యోగా, అల్పాహారం చేసిన ఎమ్మెల్యే సునీత**






రాప్తాడు : అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున మాత్రమే యోగా చేస్తే సరిపోదని.. ప్రతి రోజు ఇది మన దైనందిన కార్యక్రమంగా మారాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం నసనకోట సమీపంలోని ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయ యోగాంధ్ర కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. విశాఖలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబులు పాల్గొన్న యోగాంధ్ర కార్యక్రమం స్ఫూర్తితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 6.30గంటల నుంచి 8గంటల వరకు యోగా చేశారు. చిన్నారులు, ఉపాధ్యాయులు, అధికారులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యోగా కార్యక్రమం అనంతరం ఎంజేపీ పాఠశాలలో చిన్నారులకు అల్పహారం వడ్డించి వారితో కలసి తిన్నారు. ముందుగా పాఠశాల పరిసరాలు, వంటశాలను పరిశీలించారు. అనంతరం చిన్నారులతో పలు అంశాల గురించి ఆరా తీశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ యోగా అన్నది ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా మనకున్న వరం అన్నారు. యోగా అనే దివ్వమైన శక్తిని మనం ప్రపంచానికి అందించామన్నారు. సంపూర్ణ ఆరోగ్యానికి ఇది చక్కటి మార్గమన్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెల రోజుల పాటు యోగాంధ్రలో అన్ని వర్గాల వారిని భాగస్వామ్యం అయ్యేలా చూశారన్నారు. అయితే అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజునో లేక ఆ నెల రోజుల పాటు యోగా చేయడం కాదని.. ప్రతి రోజు దీనిని సాధన చేస్తేనే మంచి ఫలితం ఉంటుందన్నారు. ఇక నుంచి యోగా మన రోజువారి కార్యక్రమాలలో భాగం కావాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. అనంతరం విద్యార్థినులకు పాఠ్య పుస్తకాలు, సామాగ్రి పంపిణీ చేశారు...

# నేడు ఎన్డీఏ కార్యాలయంలో అందుబాటులో మంత్రి.

**ప్రజలకు... కార్యకర్తలకు... నేడు అందుబాటులో మంత్రి.**

**ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఆదివారం అందుబాటులో మంత్రి.**

**మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు వెల్లడి.**





ధర్మవరం రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదివారం ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ పార్టీ కార్యాలయంలో మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం వరకు ప్రజలకు అందుబాటులో ఉంటారని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ..... మంత్రి ని స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు నేరుగా కలుసుకొని తమ సమస్యలు, అభిప్రాయాలు, వినతులు మరియు అభ్యర్థనలు వెల్లడించవచ్చునని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలోని ఆరోగ్య వ్యవస్థను మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్న మంత్రి, ప్రజల అభిప్రాయాలను స్వయంగా తెలుసుకోవడానికి ఈ తరహా సమావేశాలను నిర్వహించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గంలోని ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే ఆయన దృష్టికి తీసుకురావచ్చు అన్నారు.

# యోగాభిలాష

శారీరక, మానసిక ఆరోగ్యాన్ని, ఏకాగ్రతను అందించే అద్భుత ప్రక్రియ యోగా. మన శరీరాన్ని ఎలా వంచాలి.శ్వాసను ఎలా బిగబట్టాలి అనేవి మ్రాతమే కాదు.మొత్తం మానవ వ్యవస్థను అర్థం చేసుకొనే విజ్ఞాన శాస్త్రం ఇది. యోగాసనాల వల్ల అవయవాలకు, మెదడుకు రక్తప్రసరణ మెరుగుపడుతుంది. అనేక రుగ్మతలను దూరం చేయడంలో ఆసనాలు ఎంతో తోడ్పడతాయని నిరూపితమైంది. ఈ నేపథ్యంలో శారీరక, మానసిక దారుఢ్యానికి జీవనశైలిలో యోగాను భాగం చేసుకున్నవారే కాదు. క్లిష్టమైన ప్రక్రియలు ప్రదర్శించి రికార్డులు నెలకొల్పేవారూ ఉన్నారు. ఒక క్రీడగా పోటీపడి పతకాలు సాధించేవారు. సరికొత్త హంగులు అద్ది ప్రయోగాలు చేసే ఔత్సాహికులూ కనిపిస్తుంటారు. ఆ కోవకు చెందినవారే గంపల లహరిదుర్గ, రేఖాడి చైత్రశివ వాసుకి, వెలుగుబంటి సాత్విక. ఈ ముగ్గురూ యోగాలో అపురూ విజయాలెన్నో అందుకున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వీరి పరిచయం.

నాట్యంతో కలిపి..

కాకినాడలోని గర్ల్స్ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న లహరి దుర్గ నృత్యాన్ని యోగాతో కలిపి నేర్చుకొంటోంది. యోగా కోచ్ దుర్గా శాంతప్రసాద్ ఆధ్వర్యంలో

# యోగాని జీవన విధానంగా మార్చుకోవాలి

**భారత సంస్కృతిని, పరంపరను తెలియజేసే యోగాసనాలను అందరూ ప్రతిరోజు అభ్యాసం చేయాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**అనంతపురం పిటిసి గ్రౌండ్ లో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు వేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు..**




అనంతపురం, : విశాఖపట్నం నుంచి శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.అనంతపురం నగరంలోని పిటిసి గ్రౌండ్ లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. విశాఖపట్నం నుంచి లైవ్ ద్వారా కార్యక్రమం వీక్షిస్తూ.. యోగా ప్రోటోకాల్ ప్రకారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు యోగాసనాలు వేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిటిసి గ్రౌండ్ లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా నిర్వహించిన జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమంలో తనతోపాటు జిల్లా ఎస్పీ, జడ్పీ చైర్మన్, జాయింట్ కలెక్టర్, వివిధ ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, వివిధ రంగాల నుంచి 5,037 మంది పాల్గొనడం జరిగిందన్నారు. చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో అందరూ పాల్గొని యోగాసనాలు చేశామన్నారు. అంతేకాకుండా 6,040 వెన్యూలలో జిల్లాలో మొత్తం దాదాపు 10 లక్షల 87 వేల మందిని కూడా ట్రైనర్లు ట్రైనింగ్ చేయడం జరిగిందని, నెల రోజులపాటు నిర్వహించిన యోగా మాసంలో పాల్గొని సహకారం అందించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. పోలీస్ యంత్రాంగం, పాత్రికేయులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు చాలా చక్కగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. యోగాంధ్ర కార్యక్రమం అనంతపురం జిల్లాలో విజయవంతంగా సంపూర్ణమైందన్నారు. ఈరోజు ఒక్కరోజే కాకుండా యోగాను ప్రతి రోజు అభ్యాసం చేసుకోవాలని అందరినీ కోరారు. ప్రతి ఒక్కరూ వారి ఆరోగ్యాన్ని బాగా పెట్టుకోవాలని, పిల్లలు, పెద్దవయస్కులు అందరూ చేయగలిగే, భారత సంస్కృతిని తెలియజేసే యోగా ఆసనాలను అందరూ చేయాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున అందరూ వచ్చి విజయవంతం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. యోగా రిజిస్ట్రేషన్ నమోదులో అనంతపురం జిల్లా రాష్ట్రంలో టాప్ 6 లో ఉందని, జిల్లాలు దాదాపు 10 లక్షల 87 మంది ప్రజలు రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం బాగా పెట్టుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా నిర్వహించిన జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమంలో 5 వేల మందికిపైగా యోగా చేయడం సంతోషకరంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో యోగాని ఆచరించాలన్నారు. స్వచ్ఛ అనంతకు కృషి చేస్తూ క్లాత్ బ్యాగ్స్ పంపిణీ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈరోజు ఒక్క రోజుకే పరిమితం కాకుండా ప్రతిరోజు ఆరోగ్యంపై దృష్టి పెట్టి యోగా చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ సంతోషకరమైన, ఆరోగ్యకరమైన అనంతకు కృషి చేయాలని పేర్కొన్నారు.అనంతరం యోగాంధ్ర కాంపిటీషన్స్ 2025లో అనంతపురం జిల్లా నుంచి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని బహుమతులు గెల్చుకున్న వారి కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జడ్పీ చైర్పర్సన్, జాయింట్ కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ దివాకర్, వివేకానంద యోగా కేంద్ర రాజశేఖర్ రెడ్డి, పతంజలి స్వాభిమాన్ ట్రస్ట్ రవిప్రసాద్, బ్రహ్మకుమారిస్ శారదా, ఆర్ట్ ఆఫ్ లివింగ్ మమత, సద్గురు ఈష ఫౌండేషన్ ఆదిత్య, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను, ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ జ్ఞాపికలను అందజేసి సన్మానించారు. తదనంతరం డిఎంహెచ్ఓ, ఆయుష్ అధికారులను, యోగా గురువులను, సన్మానించడం జరిగింది. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ కు శాలువా కప్పి మొక్కను అందజేసి నగరపాలక సంస్థ కమిషనర్ సన్మానించడం జరగగా, జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్, జడ్పి చైర్ పర్సన్, తదితరులను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి సే నో టు ప్లాస్టిక్ బ్యాగ్ అంటూ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో క్లాత్ బ్యాగ్స్ ని అందజేశారు. అనంతరం యోగా ప్రతిజ్ఞ చేసి, జాతీయగీతం ఆలపించి కార్యక్రమాన్ని ముగించారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సెల్ఫీ పాయింట్ల వద్ద సెల్ఫీ దిగేందుకు ప్రజలు పోటీపడ్డారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ మాజీ మేయర్ ఎం.స్వరూప, డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీవో కేశవ నాయుడు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిఆర్డీఏ పిడి శైలజ, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, లాల్యానాయక్, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పావని, డీపీఓ నాగరాజునాయుడు, జడ్పి సిఈఓ శివశంకర్, డ్వామా పిడి సలీం భాష, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, తహసిల్దార్ హరికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, యోగా గురువులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు, పెద్ద ఎత్తున ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామరెడ్డి తాగునీటి పథకం కింద ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీరు వెళ్లేలా చూడాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

**కార్మికులకు ఏ సమస్య వచ్చినా తాము తోడుగా ఉంటాం**

**శ్రీరామరెడ్డి తాగునీటి పథకంలో పనిచేస్తున్న కార్మికులకు న్యాయం చేసేందుకు అవసరమైన సహకారం అందిస్తాం**

**ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**

**శ్రీరామరెడ్డి తాగునీటి పథకంలో పనిచేస్తున్న కార్మికులకు ఎప్పటికప్పుడు జీతాలు, పిఎఫ్ చెల్లించడం కాంట్రాక్టర్ల బాధ్యత**

**కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు**



అనంతపురం,: శ్రీరామరెడ్డి తాగునీటి పథకం అమలుకు అడ్డంకులు లేకుండా చూడాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో శ్రీరామరెడ్డి తాగునీటి పథకం అమలుకు సంబంధించి సంబంధిత కార్మికుల యూనియన్ నాయకులు, ఆర్డబ్ల్యుఎస్ అధికారులతో ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పది రోజుల కిందట శ్రీరామరెడ్డి తాగునీటి పథకం అమలుకు సంబంధించి సంబంధిత కార్మికుల యూనియన్ నాయకులు, కాంట్రాక్టర్లు, ఆర్డబ్ల్యుఎస్ అధికారులతో సమావేశం నిర్వహించామన్నారు. ఇందులో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు, పిఎఫ్ కు సంబంధించి 5.2 కోట్ల రూపాయల బిల్లులను అప్లోడ్ చేశామని, ఆర్థిక శాఖకు పంపించామని, పేమెంట్ ఫండ్ క్లియరెన్స్ లో ఉందన్నారు. ఇది చాలా ముఖ్యమైన పథకమని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండాలని ప్రభుత్వ విప్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యేలతో కలిసి సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ పథకం కింద టైం టు టైం రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పేమెంట్ చేస్తున్నామన్నారు. ఈ పథకంలో చట్ట ప్రకారం ఏఏ ఉల్లంఘనలు అయ్యాయో చూడాలని, దాని ప్రకారం సంబంధించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇది అత్యవసర సేవ అని అన్నారు. గత ఏడాది కాలంగా 17.42 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందని, 5.2 కోట్ల రూపాయల బిల్లులు అప్లోడ్ చేశామన్నారు. సమస్యల పరిష్కారానికి తాము సదుద్దేశంతో ఉన్నామని, పథకం కింద అన్ని గ్రామాలకు నీరు వెళ్లాలని, ఇప్పుడైనా కార్మికుల విధులకు రావాలన్నారు. సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ పద్ధతులు ఏమున్నాయో మాట్లాడుతున్నామన్నారు. శ్రీరామరెడ్డి తాగునీటి పథకం కింద రెగ్యులర్ గా సమావేశం చేస్తామన్నారు. ఇప్పటినుంచి అన్ని వివరాలు సక్రమంగా తనిఖీ చేయాలని ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈని ఆదేశించారు. ఈ పథకం సక్రమంగా అమలు కావడానికి ప్రజాప్రతినిధులతో కలిసి అమరావతికి వెళ్లి మాట్లాడుతామని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు. కార్మికుల నాయకుల నుంచి సానుకూల స్పందన ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఈ పథకం కింద ఇప్పటి వరకు మొత్తం పెండింగ్ వివరాలు అందజేయాలని ఆదేశించారు. శ్రీరామరెడ్డి తాగునీటి పథకంలో పనిచేస్తున్న కార్మికులకు న్యాయం చేయాలి.. అందుకు అవసరమైన సహకారం అందిస్తాం : ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీరామరెడ్డి తాగునీటి పథకంలో పనిచేస్తున్న కార్మికులకు న్యాయం చేయాలని, అందుకు అవసరమైన సహకారం అందిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిని కలిసి ఈ పథకం కింద అవసరమైన డబ్బులు తీసుకువస్తామన్నారు. అధికారులు కూడా డబ్బులు కట్టకపోతే సంబంధిత కాంట్రాక్టర్ లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. పీఎఫ్ బకాయిలకు సంబంధించి 16 లక్షల రూపాయలు వచ్చే మంగళవారంలోపు కట్టించాలన్నారు. పాత బకాయిలను బిల్లులు వచ్చిన వెంటనే క్లియర్ చేస్తామన్నారు. రెండు నెలల పెండింగ్ బకాయిలు కూడా చెల్లించేలా చూస్తామన్నారు. కార్మికులకు ఏ సమస్య వచ్చినా తాము తోడుగా ఉంటామన్నారు. గతంలో ఇబ్బందులు ఉండేవని, ప్రస్తుతం డబ్బులు ఇస్తున్నారని, దయచేసి కార్మికులు సమ్మె విరమించాలన్నారు. వచ్చే సోమవారం నుంచి పనులు చేయించాలన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాదికాలంగా ఎన్ని నిధులు ఇచ్చారో పూర్తి వివరాలు తెలపాలని ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈకి సూచించారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాలు వెనుకబడిన ప్రాంతాలని, నీరు రాక చాలా గ్రామాల్లో ప్రజలు మూడు నెలలుగా ఇబ్బంది పడుతున్నారన్నారు. నీటి సరఫరా అత్యవసర సేవ అని, సంబంధిత కాంట్రాక్టర్ల వద్ద తప్పులు ఉన్నాయని, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. కాంట్రాక్టర్లతో ప్రభుత్వం ఏం అగ్రిమెంట్లు చేసుకున్నారో వివరాలు చెప్పాలన్నారు. వెంటనే పథకం అమలయ్యేలా చూడాలన్నారు. శ్రీరామరెడ్డి తాగునీటి పథకంలో పనిచేస్తున్న కార్మికులకు ఎప్పటికప్పుడు జీతాలు, పిఎఫ్ చెల్లించడం కాంట్రాక్టర్ల బాధ్యత : కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఈ సందర్భంగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ శ్రీరామరెడ్డి తాగునీటి పథకంలో పనిచేస్తున్న కార్మికులకు ఎప్పటికప్పుడు జీతాలు, పిఎఫ్ చెల్లించడం కాంట్రాక్టర్ల బాధ్యత అని అన్నారు. కార్మికులకు కాంట్రాక్టర్లు న్యాయం చేయాలన్నారు. పిఎఫ్ అనేది కార్మికుల హక్కు అని, పిఎఫ్ రూల్స్ ప్రకారం ఎందుకు చెల్లించలేదో చూడాలని, సంబంధిత కాంట్రాక్టర్లపై ఎందుకు చర్యలు తీసుకోలేదో తెలపాలన్నారు. కార్మికుల సమ్మె రకరకాల కుట్రలో భాగంగా జరుగుతోందని, దీనిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఓబులు మాట్లాడుతూ కార్మికులకు పెండింగ్ ఉన్న రెండు నెలల జీతం అందించాలని, పిఎఫ్ బకాయిలు కట్టాలని కోరారు.ఈ సమావేశంలో ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, ఈఈ మురళీధర్ రావు, డిఈ శిరీష, ఏఈ శ్రీనివాసులు, సంబంధిత కార్మికులు పాల్గొన్నారు.

యోగా ప్రాధాన్యతను ఎంతో ముందు గుర్తించిన కొద్దిమంది రాజకీయ నాయకుల్లో సీఎం చంద్రబాబు ఒకరు.. ఆరోగ్యానికి దివ్య ఔషధం అయిన యోగాని ప్రతి ఒక్కరూ తమ జీవన మార్గంలో యోగా అభ్యసనాన్ని భాగం చేసుకోవాలన్నదే సీఎం ఆకాంక్ష. యోగాంధ్ర-2025ను ఆచరించేలా విశ్వవ్యాప్తం చేసి ప్రపంచ ప్రజలు సుఖ, సంతోషాలతో పాటు రాష్ట్రంలో ప్రజలు మంచి ఆరోగ్యవంతులుగా తయారు కావడానికి సియం చంద్రబాబు ఒక బృహత్తర యజ్ఞాన్ని చేపట్టారు.

అద్భుతమైన ఆరోగ్య విజ్ఞానం.. యోగా

స్వర్గీయ నందమూరి తారకరామారావు 1987లో యోగాకి గుర్తింపు ఇస్తూ 25 ఆఫ్ 1987 చట్టంలో ఆంధ్రప్రదేశ్ యోగాధ్యయన పరిషత్‌ను స్థాపించారు. ఆ పరిషత్ అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు 1999లో ఒక మాస్టర్ ప్లాన్‌కి ఆమోదం తెలిపారు. ఇప్పుడు ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్ వైపు అడుగులు వేయాలనే ధృఢ సంకల్పంతో ఆయన నేడు జరుగుతున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని గ్లోబల్ రికార్డు నెలకొల్పే విధంగా ఒక ఛాలెంజ్‌గా తీసుకుని నిర్వహిస్తున్నారు..

టీచర్లపై పర్యవేక్షణకు.. కొత్త మెషీన్లు అవసరమా?

చరిత్రకెక్కనున్న విశాఖ యోగా..

నేడు విశాఖలో ఆర్.కే బీచ్ నుంచి భీమిలి వరకు 26 కిలోమీటర్ల పరిధిలో 247 కంపార్ట్ మెంట్‌లలో 5 లక్షల మందితో నిర్వహిస్తున్న యోగా కార్యక్రమం ప్రపంచ రికార్డు సృష్టించను న్నది. రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మంది యోగాలో ప్రవే శించేలా అవగాహన, శిక్షణ కార్యక్రమాలు చేపట్టింది ప్రభుత్వం. ప్రస్తుత బిజీ జీవితంలో మనకు మనపై నియంత్రణ కలిగి, ప్రశాంతతో, ఏకాగ్రతతో, శారీరక, మానసిక ప్రశాంతతో అందరూ యోగాను అనుసరించి. ప్రభుత్వం చేపడుతున్న యోగా కార్యక్రమం వల్ల యోగాంధ్రగా రాష్ట్రానికి ప్రపంచంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు వచ్చే అవకాశముంది.

# యోగాంధ్ర.. ఒక ప్రపంచ రికార్డు

మనిషి తెలివి.. ఏ సాంకేతికతకూ లేదు!

177 దేశాల్లో యోగానుబంధం..

నేడు మానవుడి ఆధునిక జీవన శైలిలో ఒత్తిడి, మానసిక ఆందోళనలు సర్వసాధారణంగా మారిపోయాయి. ఈ నేపథ్యంలో అంతర్గత శాంతికి, శారీరక ఆరోగ్యానికి యోగా ఒక దివ్యౌషధంగా నిలుస్తోంది. ప్రాచీన భారతదేశపు ఆధ్యాత్మిక వారసత్వంగా ఆవిర్భవించిన యోగా, నేడు ప్రపంచ వ్యాప్తంగా 177 దేశాలకు పైగా మిలియన్ల మంది జీవితాల్లో విడదీయరాని బంధంగా మారింది. విశాఖలో నేడు జరుగుతున్న అంతర్జాతీయ యోగా కార్యక్రమానికి దేశ ప్రధాని మోడీ హాజరవుతున్నారు.. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరిపే ఆలోచనను భారత ప్రధాని నరేంద్ర మోడీ 2014 సెప్టెంబర్ 27న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ప్రతిపాదించగా, 2014 డిసెంబర్‌లో, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 177 దేశాల మద్దతుతో జూన్ 21 ని అంతర్జాతీయ యోగా దినంగా ప్రకటించింది.

చక్కని తెలుగు మాట్లాడితేనే.. చక్కని ఇంగ్లీష్ మాట్లాడగలరు!

40 దేశాల ప్రతినిధులు..

ప్రధాని నరేంద్ర మోడీ సూచన మేరకు 2015 జూన్ 21 నుంచి ప్రతి ఏటా ప్రభుత్వ ప్రమేయంతో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అప్పటి నుంచి ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది యోగా చేయడం ప్రారంభమైంది. ఇది భారత దేశానికి గర్వకారణం. విశాఖలో జరిగే యోగా కార్యక్రమంలో 40 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొననున్నారు.. యోగా కేవలం ఒక వ్యాయామ పద్ధతి కాదు, అది ఒక జీవన విధానం. యోగా ప్రాచీన భారత దేశంలో ఏర్పడిన ఒక జీవన విధానం. ప్రపంచంలోని అనేక దేశాల్లో యోగా శిబిరాలు, ప్రజా కార్యక్రమాలు, స్కూల్స్, యూనివర్సిటీలు, ప్రభుత్వ స్థాయిలో యోగా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

ఆరోగ్యానికి మార్గదర్శిని

యోగా ద్వారా భారతదేశం తన సాంస్కృతిక శక్తిని ప్రపంచానికి పరిచయం చేసింది. అంతర్జాతీయ యోగా దినోత్సవం ఒక ప్రత్యేకమైన అవకాశంగా నిలుస్తోంది. మన పూర్వీకులు అనుసరించిన ఈ అమూల్యమైన పద్ధతిని మనం జీవితంలో అమలు చేస్తే, శారీరకంగా, మానసికంగా సమతుల్యం సాధించవచ్చు. ఆరోగ్యానికి మార్గదర్శిని అయిన అంతర్జాతీయ యోగా దినోత్సవం ద్వారా ప్రపంచం నేడు భారతీయ సంప్రదాయాన్ని గౌరవిస్తుంది. మనం దానిని పాటించడమే దేశానికి గౌరవం, మనకు ఆరోగ్యం.

రెండు కోట్ల మంది యోగాలో ప్రవేశం..

రైతులు, విద్యార్థులు, కార్మికులు ఇలా ప్రతి వర్గాన్ని యోగాంధ్రలో భాగం చేసే లక్ష్యంతోనే థీమ్ యోగా కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మంది యోగాలో ప్రవేశించేలా అవగాహన, శిక్షణ కార్యక్ర మాలు చేపట్టారు.. ఒత్తిడి నుండి విముక్తి పొందాలంటే యోగ ఎంతో ఉపయోగపడుతుంది. యోగా సాధనలో మానసిక సమస్యలు, శారీరక రుగ్మత నుంచి విముక్తి లభిస్తుంది. అందుకే ప్రజలకు యోగాపై అవగాహన కలిగించి అందరూ ప్రతి రోజూ యోగా చేసే విధంగా ప్రణాళికలు రూపొందించుకునే విధంగా శిక్షణా కార్యక్రమాలు చేపట్టింది కూటమి ప్రభుత్వం..

## బీఎస్ఎన్ఎల్‌లో కేవలం రూ.147 ప్లాన్‌తో

# 30 రోజుల వ్యాలిడిటీ.. బెనిఫిట్స్ ఇవే




ఈ ప్లాన్ కూడా 30 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఇది అపరిమిత కాలింగ్, రోజుకు 3% డేటా, రోజుకు 100 లను అందిస్తుంది. డేటా పరిమితి అయిపోయిన తర్వాత ఇంటర్నెట్ వేగం 40 %ఖఎజూం%కి తగ్గుతుంది. ప్రతిరోజూ ఎక్కువ ఇంటర్నెట్ అవసరమయ్యే వినియోగదారులకు.. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన వినియోగదారుల కోసం అత్యంత చౌకైన ప్లాన్‌ను ప్రారంభించింది. మీరు తక్కువ బడ్జెట్‌లో ఒక నెల మొత్తం వ్యాలిడిటీ ఒక ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే, ఈ ప్లాన్ వినియోగదారులకు ఉపయోగకరంగా ఉంటుంది. బీఎస్ఎన్ఎల్ చౌకైన ప్లాన్ రూ. 147 నుండి ప్రారంభమవుతుంది. రూ. 147 ప్లాన్ 30 రోజులు. మీరు ఈ ప్లాన్ ఒక రోజు ధరను పరిశీలిస్తే, అది కేవలం రూ. 5 మాత్రమే. మీరు తక్కువ బడ్జెట్‌లో మంచి రీఛార్జ్ ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే ఈ ప్లాన్‌లు మీకు మంచి ఎంపిక కావచ్చు. బీఎస్ఎన్ఎల్ రూ.147, రూ.247, రూ.299 ప్రీపెయిడ్ ప్లాన్‌లను ప్రారంభించింది. ఈ మూడు ప్లాన్‌లు 30 రోజుల చెల్లుబాటుతో వస్తాయి. కానీ ప్రయోజనాలు భిన్నంగా ఉంటాయి.

**మహిళలకు షాక్.. భారీగా పెరిగిన బంగారం ధరలు.. తులం ఎంతంటే..!**

**రూ.147 ప్లాన్:**

బీఎస్ఎన్ఎల్ రూ.147 ప్రీపెయిడ్ ప్లాన్ 30 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్ లో వినియోగదారులు అపరిమిత వాయిస్ కాలింగ్ సేవను పొందుతారు. దీనితో పాటు 10% డేటా కూడా లభిస్తుంది. 10%డేటా అయిపోయిన తర్వాత ఇంటర్నెట్ వేగం 40 కి తగ్గుతుంది. ఎక్కువ కాల్స్ చేయాల్సిన, తక్కువ డేటా అవసరమయ్యే వినియోగదారులకు ఈ ప్లాన్ మంచిది.

**రూ. 247 ప్రీపెయిడ్ ప్లాన్:**

247 రూపాయల బీఎస్ఎన్ఎల్ ప్రీపెయిడ్ ప్లాన్ కూడా 30 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. దీనిలో వినియోగదారులు అపరిమిత కాలింగ్, 50% డేటా, రోజుకు 100 ల సౌకర్యాన్ని పొందుతారు. డేటా అయిపోయిన తర్వాత వేగం మళ్ళీ 40 %ఖఎజూం% కి తగ్గుతుంది. ఈ ప్లాన్ అదనపు ప్రయోజనం ఏమిటంటే ఇందులో బీఎస్ఎన్ఎల్ ట్యూన్స్ సౌకర్యం, రూ.10 టాక్ టైమ్ కూడా ఉన్నాయి.

**వంటగది గ్యాస్ సిలిండర్‌కు ఎరుపు రంగు ఎందుకు ఉంటుంది? అసలు రహస్యం ఇదే?**

**రూ. 299 ప్రీపెయిడ్ ప్లాన్**

రూ.299 ప్లాన్ కూడా 30 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఇది అపరిమిత కాలింగ్, రోజుకు 3%+ డేటా, రోజుకు 100 %యామీ%లను అందిస్తుంది. డేటా పరిమితి అయిపోయిన తర్వాత ఇంటర్నెట్ వేగం 40ి తగ్గుతుంది. ప్రతిరోజూ ఎక్కువ ఇంటర్నెట్ అవసరమయ్యే వినియోగదారులకు ఈ ప్లాన్ ప్రయోజనకరంగా ఉంటుంది. మొత్తంమీద బీఎస్ఎన్ఎల్ ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లు వివిధ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించారు. మీకు కాల్స్ మాత్రమే అవసరమైతే రూ. 147 ప్లాన్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. మీకు మరిన్ని డేటా, %యామీ% సర్వీస్ కావాలంటే మీరు రూ. 247 లేదా రూ. 299 ప్లాన్‌లను ఎంచుకోవచ్చు.

## సీటు వద్దకే భోజనం.. ఇక ఎక్స్‌ప్రెస్ రైళ్లలో కూడా.. ఐఆర్‌సీటీసీ కొత్త సర్వీస్



ఆన్‌లైన్‌లో ఆహారం బుక్ అవుతుంది. మీరు వెబ్‌సైట్ ద్వారా స్టాండర్డ్ మీల్ లేదా రైల్ నీర్‌ను ముందస్తుగా బుక్ చేసుకోవచ్చు. చెల్లింపు డిజిటల్‌గా ఉంటుంది. నగదు ఇవ్వాల్సిన అవసరం లేదు. ఆహారం నిర్ణీత ధరకే లభిస్తుంది. అధిక ఛార్జీలు ఉండవు. మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణించే ప్రయాణికుల కోసం గొప్ప, సౌకర్యవంతమైన సేవను ప్రారంభించింది. ఈ ఇ-ప్యాంట్రీ సేవ ఇప్పుడు రైలు సీట్లలో ప్రయాణికులకు శుభ్రమైన, సకాలంలో ఆహారాన్ని అందిస్తుంది. గతంలో ప్రీమియం రైళ్లలో మాత్రమే ఆహారం కోసం ఆన్‌లైన్ బుకింగ్ సౌకర్యం అందుబాటులో ఉండేది. ఇప్పుడు ఈ సౌకర్యం మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో కూడా ప్రారంభించారు. ప్రయాణ సమయంలో అధిక ఛార్జీలు, అనధికార విక్రేతలు, నాణ్యత లేని ఆహారం గురించి తరచుగా ఫిర్యాదు చేసే ప్రయాణికులకు ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. నాణ్యమైన ఆహారంతో పాటు బడ్జెట్ ధరల్లోనే లభించనుంది. ఈ-ప్యాంట్రీ అనేది ప్రారంభించిన డిజిటల్ భోజన బుకింగ్ సౌకర్యం, ఇది మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణికుల సీటు వద్ద భోజనం అందిస్తుంది. కన్ఫర్మ్, లేదా పాక్షికంగా ధృవీకరించిన టిక్కెట్లు ఉన్న ప్రయాణికులు ఈ సేవను పొందవచ్చు. ప్యాంట్రీ కార్ అందుబాటులో ఉన్న రైళ్లలో ఈ సేవ వర్తిస్తుంది.

**500 రూపాయల నోట్లు కూడా రద్దు అవుతాయా..? ఇవే 3 పెద్ద కారణాలు**

**సేవను ఎలా ఉపయోగించాలి?**

టికెట్ బుక్ చేసుకునేటప్పుడు లేదా తరువాత బుక్ చేసిన టికెట్ హిస్టరీ విభాగానికి వెళ్లి ఇ-ప్యాంట్రీ ఆప్షన్‌ను ఎంచుకోండి. బుకింగ్ తర్వాత, మీకు లేదా ఇమెయిల్ ద్వారా మీల్ వెరిఫికేషన్ కోడ్ అందుతుంది. ప్రయాణ రోజున మీ %వీఎజ% కోడ్‌ను చూపించడం ద్వారా మీ సీటు వద్ద భోజనం పొందండి.

**ఈ-ప్యాంట్రీ సేవ ముఖ్య లక్షణాలు:**

ఆన్‌లైన్‌లో ఆహారం బుక్ అవుతుంది. మీరు వెబ్‌సైట్ ద్వారా స్టాండర్డ్ మీల్ లేదా రైల్ నీర్‌ను ముందస్తుగా బుక్ చేసుకోవచ్చు. చెల్లింపు డిజిటల్‌గా ఉంటుంది. నగదు ఇవ్వాల్సిన అవసరం లేదు. ఆహారం నిర్ణీత ధరకే లభిస్తుంది. అధిక ఛార్జీలు ఉండవు. లైసెన్స్ పొందిన విక్రేతలు మాత్రమే ఆహారాన్ని అందిస్తారు. కోడ్ ద్వారా గుర్తింపును నిర్ధారించడం, సరైన ప్రయాణికుడికి ఆహారాన్ని డెలివరీ చేయడం. ప్రతి ఆర్డర్, పన్ను సమ్మతి డిజిటల్ పర్యవేక్షణ ఉంటుంది. ఆహారం డెలివరీ కాకపోతే డబ్బులు రీఫండ్ అవుతుంది. దానికి సంబంధించిన సమాచారం ఇమెయిల్/వాట్సాప్ ద్వారా ప్రయాణికుడికి అందుతుంది ఈ సేవ భారతదేశంలోనే అత్యంత దూరం ప్రయాణించే రైలు వివేక్ ఎక్స్‌ప్రెస్ (22503/04)తో ప్రారంభించింది. రాబోయే 60 రోజుల్లో మరో 25 రైళ్లలో (100 రాక్‌లు) ఇది అమలు చేయనున్నారు. ఇది విజయవంతం అయిన తర్వాత దేశవ్యాప్తంగా ఉన్న ఇతర మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రవేశపెట్టనున్నారు.

# 1000 యూట్యూబ్ వ్యూస్‌కు ఎంత ఆదాయం




ఆదాయాలను చాలా విషయాలు ప్రభావితం చేస్తాయి. అతి పెద్ద తేడా ఏమిటంటే ప్రేక్షకుల దేశం. అమెరికన్, యూరోపియన్ ప్రేక్షకులకు చాలా ఎక్కువగా ఉన్నప్పటికీ, భారతదేశంలో ఇది చాలా తక్కువగా ఉంది. అదే సమయంలో వీడియో అంశం కూడా ముఖ్యమైనది. ఆర్థికం, సాంకేతికత.. నేటి డిజిటల్ యుగంలో వినోదం, ఆదాయానికి ఒక ప్రధాన వేదికగా మారింది. ఎవరైనా తమ ఆసక్తి లేదా నైపుణ్యం వీడియోను ఇంటి నుండే సృష్టించి లో అప్‌లోడ్ చేయవచ్చు. ఆ వీడియో లక్షలాది మందికి చేరుతుంది. అందువల్ల చాలా మంది మనస్సులో ఎప్పుడూ ఒక ప్రశ్న ఉంటుంది: “లో 1000 వ్యూస్‌కు ఎంత ఆదాయం వస్తుంది? ఈ ప్రశ్నకు సమాధానం గురించి అనేక పుకార్లు, ఊహాగానాలు ఉన్నాయి. కానీ మీరు నిజమైన సమాచారం ఏంటో తెలుసుకుందాం.

**అంటే ఏమిటి?**

అంటే “కాస్ట్ పర్ మిల్లె”, అంటే 1000 వ్యూస్‌లకు మీరు సంపాదించే డబ్బు. వీక్షకులు వీక్షించే ప్రకటనల ఆధారంగా ఆదాయాన్ని కొలవడానికి ఇది ఉపయోగపడుతుంది. అంటే “క్లిక్‌కి అయ్యే ఖర్చు”, ఇది వీక్షకులు ఒక వీడియోపై క్లిక్ చేసినప్పుడు మీకు లభించే మొత్తం డబ్బు. వీక్షకుడు వీడియో మాత్రమే చూస్తే, వర్తిస్తుంది. కానీ వారు దానిపై క్లిక్ చేస్తే, వర్తిస్తుంది. ఈ రెండు మోడల్స్ సృష్టికర్తలకు ప్రాథమిక ఆదాయ వనరులు.

**1000 వ్యూస్‌ల నుండి ఎంత ఆదాయం వస్తుంది?**

1000 వ్యూస్‌లు వస్తే వెంటనే చాలా డబ్బు సంపాదిస్తామనే అపోహ చాలా మందికి ఉంది. కానీ వాస్తవం భిన్నంగా ఉంది. భారతదేశంలో సగటు రూ.20, రూ.150 మధ్య ఉంటుంది. కానీ ఇది కేవలం దాని వ్యూస్‌పై ఆధారపడి ఉంటుంది. ప్రతి వెయ్యి వీక్షణలకు సగటున 200 నుండి 300 వస్తున్నాయి. కాబట్టి వాస్తవ ఆదాయాలు రూ.5 నుండి రూ.40 మధ్య ఉంటాయి. ఈ రేట్లు ప్రతి ఛానెల్ అంశం, ప్రేక్షకులు, ప్రకటనల ఆకృతిని బట్టి మారుతూ ఉంటాయి.

**ఆదాయాలను ఏది ప్రభావితం చేస్తుంది?**

ఆదాయాలను చాలా విషయాలు ప్రభావితం చేస్తాయి. అతి పెద్ద తేడా ఏమిటంటే ప్రేక్షకుల దేశం. అమెరికన్, యూరోపియన్ ప్రేక్షకులకు చాలా ఎక్కువగా ఉన్నప్పటికీ, భారతదేశంలో ఇది చాలా తక్కువగా ఉంది. అదే సమయంలో వీడియో అంశం కూడా ముఖ్యమైనది. ఆర్థికం, సాంకేతికత, విద్య వంటి అంశాలపై ఎక్కువ ప్రకటనలు ఉన్నాయి. ఇది ఆదాయాన్ని పెంచుతుంది. ఇంకా, వీడియో నిడివి, ఎంగేజ్‌మెంట్ రేటు, థంబ్‌లైన్, టైటిల్ కూడా జనాలను ఆకర్షించడంలో పాత్ర పోషిస్తాయి.

**జబతీతీవఅ 500 రూపాయల నోట్లు కూడా రద్దు అవుతాయా..? ఇవే 3 పెద్ద కారణాలు**

**శీబుబఎవలో డబ్బు సంపాదించడానికి ఇతర మార్గాలు:**

ఒక్కటే సరిపోదు. %శీబుబఎవ% ఆదాయాలకు ఇంకా చాలా ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. స్పాన్సర్ చేయబడిన వీడియోలు బ్రాండ్‌లతో నేరుగా పని చేయడం ద్వారా పొందవచ్చు. అనుబంధ మార్కెటింగ్ ద్వారా సృష్టికర్త మరొక కంపెనీ ఉత్పత్తులకు లింక్‌ను అందిస్తారు. అలాగే కొనుగోళ్లపై కమీషన్ సంపాదిస్తారు. ఛానల్ సభ్యత్వాలు, సూపర్‌చాట్, వస్తువుల అమ్మకం కూడా ముఖ్యమైన వనరులు. అందువల్ల, క్రమం తప్పకుండా, తీవ్రంగా పనిచేసే యూట్యూబర్‌లకు వివిధ ఆదాయ ద్వారాలు తెరిచి ఉంటాయి.

## 2వేల రూపాయల నోట్లపై రిజర్వ్ బ్యాంక్ కీలక ప్రకటన




జారీ కార్యాలయాలు అక్టోబర్ 9, 2023 నుండి వ్యక్తులు, సంస్థల నుండి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడానికి రూ. 2,000 నోట్లను స్వీకరిస్తున్నాయి. దీనితో పాటు ప్రజలు దేశంలోని ఏ పోస్టాఫీసు నుండి అయినా రూ. 2,000 నోట్లను.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) రూ.2,000 నోట్లను రద్దు చేసిన రెండు సంవత్సరాల తరువాత కూడా రూ.6,181 కోట్ల విలువైన నోట్లు ప్రజల వద్ద ఉన్నాయి. ఆర్బీఐ సోమవారం విడుదల చేసిన అధికారిక డేటాలో ఇందుకు సంబంధించి సమాచారం అందించింది. ఈ రూ. 2000 నోట్లు ఇప్పటికీ మార్కెట్లో ఉన్నాయని, వంద శాతం ఇంకా తమ వద్దకు చేరలేదని తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మే 19, 2023న రూ.2000 నోట్లను చలామణి నుండి ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. మే 19, 2023న వ్యాపారం ముగిసే సమయానికి చెలామణిలో ఉన్న రూ.2000 నోట్ల మొత్తం విలువ రూ.3.56 లక్షల కోట్లుగా ఉండగా, మే 31, 2025న వ్యాపారం ముగిసే సమయానికి ఇది రూ.6,181 కోట్లకు తగ్గిందని ప్రకటనలో తెలిపింది. ఈ విధంగా మే 19, 2023 వరకు చెలామణిలో ఉన్న రూ. 2000 నోట్లలో 98.26 శాతం తిరిగి వచ్చాయని సెంట్రల్ బ్యాంక్ తెలిపింది. ఈ నోట్లను డిపాజిట్ చేయడానికి లేదా మార్పిడి చేసుకోవడానికి అక్టోబర్ 7, 2023 వరకు అన్ని బ్యాంకు శాఖలలో అందుబాటులో ఉంది. ఇప్పుడు ఈ సౌకర్యం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన 19 ఇష్యూ కార్యాలయాలలో మాత్రమే అందుబాటులో ఉంది. జారీ కార్యాలయాలు అక్టోబర్ 9, 2023 నుండి వ్యక్తులు, సంస్థల నుండి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడానికి రూ. 2,000 నోట్లను స్వీకరిస్తున్నాయి. దీనితో పాటు ప్రజలు దేశంలోని ఏ పోస్టాఫీసు నుండి అయినా రూ. 2,000 నోట్లను ఇండియన్ పోస్ట్ ద్వారా ఏ ఆర్బీఐ కార్యాలయానికైనా పంపి తమ బ్యాంకు ఖాతాలలో జమ చేసుకోవచ్చు.

**మార్కెట్లో ఇంకా చాలా నోట్లు ఉన్నాయి:**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, 2000 రూపాయల నోట్లలో 98.26 శాతం తిరిగి వచ్చినప్పటికీ, రూ. 6,181 కోట్ల విలువైన 2000 నోట్లు ఇప్పటికీ మార్కెట్లో ఉన్నాయని ఆర్బీఐ పేర్కొంది. 6,181 కోట్ల విలువైన ఈ 2000 రూపాయల నోట్ల సంఖ్య దాదాపు 3 కోట్లు. మీ దగ్గర కూడా రూ.2000 నోటు ఉంటే, మీరు దానిని పోస్ట్ ఆఫీస్ ద్వారా రీఫండ్ కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తిరిగి పంపవచ్చు.

## ఫింగర్ ప్రింట్, ఫేస్ అన్‌లాక్, పిన్.. ఇందులో

# ఏ పాస్‌వర్డ్ ఎక్కువ భద్రతను అందిస్తుంది!




ఫేస్ అన్‌లాక్, వేలిముద్రతో పాటు కొందరు పిన్ కోడ్‌ను కూడా ఉపయోగిస్తారు. వేలిముద్ర లేదా ఫేస్ అన్‌లాక్ ఉపయోగించడం కంటే పిన్ కోడ్‌ను ఉపయోగించడం మరింత సురక్షితం. ఎందుకంటే మీ వేలు లేదా ముఖ గుర్తింపు ను దొంగిలించడం ద్వారా.. ఫోటోలు, వీడియోలు, ముఖ్యమైన పత్రాల నుండి బ్యాంకింగ్ వివరాల వరకు మన మొబైల్ ఫోన్లలో మన వ్యక్తిగతమైనవి చాలా వరకు సేవ్ చేసుకుంటాము. అందువలన ప్రతి ఒక్కరూ ఫోన్ భద్రతను బలంగా ఉంచడానికి ప్రయత్నిస్తారు. భద్రత కోసం కొంతమంది తమ ఫోన్‌ను సురక్షితంగా ఉంచుకోవడానికి వేలిముద్ర, ఫేస్ అన్‌లాక్‌ను ఉపయోగిస్తారు. మరికొందరు పిన్ కోడ్‌ను ఉపయోగిస్తారు. కానీ ఈ మూడు ఎంపికలలో ఏది బలమైన భద్రతను అందిస్తుంది? దీని గురించి తెలుసుకుందాం.

**వేలిముద్ర సెన్సార్:**

నేడు చాలా మంది తమ ఫోన్‌ను లాక్ చేయడానికి ఫింగర్‌ప్రింట్ సెన్సార్‌ను ఉపయోగిస్తున్నారు. దీనికి కారణం సెన్సార్ ఫోన్‌ను త్వరగా అన్‌లాక్ చేస్తుంది. కానీ బలమైన భద్రత కోసం వేలిముద్ర సెన్సార్ మంచి ఎంపిక కాదు. ప్రతి వేలిముద్ర ప్రత్యేకంగా ఉంటుందనేది నిజమే. కానీ మీరు నిద్రపోతున్నప్పుడు ఎవరైనా సెన్సార్‌పై వేలు పెట్టడం ద్వారా మీ ఫోన్‌ను అన్‌లాక్ చేయవచ్చు.

**ఇవే 3 పెద్ద కారణాలు**

**ఫేస్ అన్‌లాక్:**

ముఖ గుర్తింపు సాంకేతికతను కూడా మోసం చేయవచ్చు. 2%ఇ% ముఖ గుర్తింపు ఉన్న సెన్సార్లను సులభంగా మోసం చేయవచ్చు. కానీ 3% స్కానింగ్ ఉన్న స్మార్ట్‌ఫోన్‌లలో (ఐఫోన్‌లు) అలాంటి ప్రమాదం తక్కువగా ఉంటుంది.

**పిన్ కోడ్:**

ఫేస్ అన్‌లాక్, వేలిముద్రతో పాటు కొందరు పిన్ కోడ్‌ను కూడా ఉపయోగిస్తారు. వేలిముద్ర లేదా ఫేస్ అన్‌లాక్ ఉపయోగించడం కంటే పిన్ కోడ్‌ను ఉపయోగించడం మరింత సురక్షితం. ఎందుకంటే మీ వేలు లేదా ముఖ గుర్తింపును దొంగిలించడం ద్వారా పిన్ కోడ్‌ను నకిలీ చేయడం సాధ్యం కాదు. మీరు కొన్ని ప్రత్యేక అక్షరాలతో పాస్‌వర్డ్‌ని ఉపయోగిస్తే మీ ఫోన్ భద్రతను బలోపేతం చేసుకోవచ్చు. పెద్ద అక్షరాలు, చిన్న అక్షరాలు, చిహ్నాలు, సంఖ్యలు బలమైన పాస్‌వర్డ్‌లో ఈ విషయాలన్నీ ఉండాలి. తద్వారా ఎవరైనా పాస్‌వర్డ్‌ను సులభంగా ఛేదించలేరు. మూడు ఎంపికలలో అత్యంత సురక్షితమైన ఎంపిక గురించి ఎంచుకోండి.

## వరద నీటిలో దూసుకుపోతున్న థార్.. వైరల్ అవుతున్న వీడియో..!




మన దేశంలో విడుదలైన అన్ని మోడళ్ల కార్లలోనూ మహీంద్ర థార్ కు ఎంతో ప్రత్యేకత ఉంది. పెద్దల నుంచి యువత వరకూ దీనికి అభిమానులే. రోడ్డుపై ఈ కారు కనిపించిందంటే ఛ్చాలు అక్కడే ఆగి చూసేవాళ్లు ఎందరో ఉంటారు. మహీంద్ర థార్ కారు గురించి పత్రికల్లో, సోషల్ మీడియాలో ఏ చిన్న వార్త వచ్చినా సరే దానికి వేల సంఖ్యలో వ్యూస్ ఉంటాయి. అలాంటి వార్త ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తెల్లటి రంగులో ఉన్న మహీంద్ర థార్ కారు వరద నీటి వచ్చిన నీటిలో దూసుకుపోతూ కనిపించింది. సుమారు 650 ఎంఎం (0.65 మీటర్లు)లోతు నీటిలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయాణించింది. స్టాక్ థార్ 650 ఎంఎం లోతు నీటిలోనూ నడిచే సామర్థ్యం కలిగి ఉందని మహీంద్ర కంపెనీ వెల్లడించింది. ఇటీవల కాలంలో అకాల వర్షాలు భారీ స్థాయిలో కురుస్తున్నాయి. దీంతో రోడ్లన్నీ జలమయమవుతున్నాయి. నగరాల్లోని రోడ్లన్నీ ముంపునకు గురవుతున్నాయి. అలా వరద నీరు నిండిన ఓ రోడ్డుపై దూసుకుపోతున్న థార్ ఎస్ యూవీ వీడియో వైరల్ గా మారింది. అయితే నిర్ణీత స్థాయికి మించిన నీటిలో ప్రయాణం చేయకూడదని కంపెనీ తెలిపింది. ముఖ్యంగా నీటి మట్టం కారు గ్రిల్ ను మించకూడదు. ఎందుకంటే ఇంజిన్ సక్రమంగా పనిచేయాలంటే గాలి అవసరం. గాలిని లోపలకు తీసుకునేందుకు ఎయిర్ ఇన్ టెక్ ఉంటాయి. ఇంజిన్ సక్రమంగా పనిచేయడానికి అవి ఛ్చాలా అవసరం. సాధారణంగా వరద నీటితో నిండిన రోడ్లపై కారు ప్రయాణం చేసినప్పుడు నీరు ఇంజిన్ లోకి ప్రవేశించి ప్రమాదం ఉంది. దీని వల్ల దాని పనితీరుకు ఆటంకం కలుగుతుంది. పిస్టన్ సీజర్ కారణంగా ఇంజిన్ నిలిచిపోయే ప్రమాదం ఉంది. ఈ రకమైన స్థితినే హైడ్రో లాక్ అని పిలుస్తారు. ఈ పరిస్థితిలో వాహనం విద్యుత్ భాగాలు పాడైపోతాయి. మహీంద్ర నుంచి విడుదలైన థార్ లైఫ్ స్టైల్ ఎస్ యూవీకి అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. అన్ని రకాల రోడ్లపై చక్కగా పరుగులు తీస్తుంది. దీని ధర రూ.13.16 లక్షల నుంచి రూ.17.62 లక్షల ఉంటుంది. ప్రస్తుత మార్కెట్ లో ఉన్న మారుతీ సుజుకి జిమ్నీ, ఫోర్స్ గూరా? తదితర మోడళ్లకు గట్టి పోటీ ఇస్తోంది.

